# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

నిజం News — Voice of Truth

సూర్యాపేట | గురువారం | 17-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 47 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### కంటి పైభాగంలో స్క్రూడ్రైవర్.

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి.తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి.



## వక్ఫ్ చట్టం పిటిషన్లపై విచారణ...

- వక్ఫ్ సవరణ చట్టం-2025ను ఆర్టికల్ 26 నిరోధించదన్న సుప్రీంకోర్టు
- ఆర్టికల్ 26 అందరికి వర్తించే లౌకికమైన స్వభావాన్ని కలిగి ఉందని వ్యాఖ్య
- తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసిన సుప్రీంకోర్టు

వక్ఫ్ సవరణ చట్టం-2025ను ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని సుప్రీంకోర్టు పేర్కొంది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకిక స్వభావాన్ని కలిగి ఉందని తెలిపింది. వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. వందల ఏళ్ల నాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

# స్మితా సబర్వాల్ పోస్టుపై చట్ట ప్రకారం వెళతాం

- స్మితా సబర్వాల్‌కు నోటీసులపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు
- సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామన్న శ్రీధర్ బాబు
- రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన సమాచారంతో మోదీ మాట్లాడారన్న మంత్రి

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం తాము ముందుకు వెళతాం

- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తాం



కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం తాము ముందుకు వెళతామని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫొటోను షేర్ చేసినందుకు పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేయడంపై ఆయన ఈ విధంగా స్పందించారు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని గుర్తు చేశారు. నకిలీ వీడియోలు, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూముల విషయం కోర్టు పరిధిలో ఉన్నందున దీనిపై ఏమీ మాట్లాడలేమని పేర్కొన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సహజమేనని అన్నారు.తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే కంచ గచ్చిబౌలి భూములపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తమది కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర పన్నుతున్నట్లుగా భావిస్తున్నామని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

# ప్రజలకు ఏదైనా చేయాలనే చిత్తశుద్ధి ఉంటే పార్టీ మారకపోయేవారు



- ఎమ్మెల్యేల పనితీరుపై ర్యాంకులు ఇస్తే సంజయ్‌కి 108వ ర్యాంకు వచ్చిందన్న కవిత
- ఓసారి ముఖ్యమంత్రి, మరోసారి ధర్మపురి అరవింద్‌తో కనిపిస్తున్నారని విమర్శ
- ఆ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో ఎందుకు చేరారో తెలియడం లేదు..
- డబ్బు కోసం వెళ్లినట్లు చెబుతున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆశ్చర్యం కలిగించిందని, ఆయన ఎందుకు ఆ నిర్ణయం తీసుకున్నారో అర్థం కావడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆయన డబ్బు కోసమే అధికార పార్టీ వైపు వెళ్లారని అందరూ అంటున్నారని ఆమె పేర్కొన్నారు.ప్రజలకు ఏదైనా చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ఆయన పార్టీ మారాల్సిన అవసరం ఉండేది కాదని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యేల పనితీరుపై ర్యాంకులు ఇచ్చారని, 119 మంది ఎమ్మెల్యేల్లో సంజయ్‌కు 108వ ర్యాంకు వచ్చిందని ఆమె ఎద్దేవా చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే ఎంత గొప్పగా పని చేస్తున్నారో ఈ ర్యాంకును బట్టి తెలుస్తోందని అన్నారు.అసెంబ్లీలో ఆయన ప్రజా సమస్యలపై ఎప్పుడు మాట్లాడలేదని, ఒక్కసారైనా నోరు విప్పింది లేదని విమర్శించారు. ఎమ్మెల్యే సంజయ్ ఒకసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కనిపిస్తారని, మరోసారి బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌తో కలిసి కనిపిస్తారని, ఆయన అయోమయంలో ఉన్నట్లుగా ఉందని అన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ జగిత్యాలకు రావాల్సిన పథకాలు, నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ నెల 27వ తేదీన జరగనున్న బీఆర్ఎస్ మహాసభ కుంభమేళా తరహాలో ఉంటుందని అన్నారు. ఈ సభకు లక్షలాది మంది తరలి వస్తారని, జగిత్యాల నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పుట్టి 25 ఏళ్లు కావడంతో ఈసారి సభకు ప్రత్యేకత ఉందని అన్నారు. ఈ రజతోత్సవ వేడుకలు కేవలం బీఆర్ఎస్ పార్టీకి సంబంధించినవి కావని, తెలంగాణ ప్రజల పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు మనల్ని తెలుగోళ్లు అనేవారు తప్ప, తెలంగాణవాళ్లు అనే గుర్తింపు లేదని అన్నారు. తెలంగాణవాళ్లు అనే ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది కేసీఆర్ అని కవిత అన్నారు.



## ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల పూర్తి కోసం సాంకేతిక కమిటీ ఏర్పాటు

- కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ
- సభ్యులుగా ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్, ఎన్జీఆర్ఎఫ్ డైరెక్టర్, జీఎస్ఐ డైరెక్టర్ తదితరులు
- సహాయక చర్యల్లో అపాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయనున్న కమిటీ

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తికి తెలంగాణ ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేశారు.ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్, జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎన్సీఎస్ డైరెక్టర్, బీఆర్వో, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, తెలంగాణ పీసీసీఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అదనపు డీజీ, సీడీవో సీఈ, నాగర్ కర్నూలు కలెక్టర్, ఎస్పీ, ఎస్-ఎల్‌బీసీ చీఫ్ ఇంజినీర్, సంబంధిత నిపుణులు ఈ సాంకేతిక కమిటీలో సభ్యులుగా ఉంటారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలోని చివరి 30 నుంచి 50 మీటర్ల మేర ఉన్న రాతి పొరల స్థితి ప్రమాదకరంగా ఉండటంతో ఆ ప్రాంతంలో ఎలాంటి సహాయక చర్యలు చేపట్టవద్దని జీఎస్ఐ సూచించింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాల రూపకల్పనకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది.నిర్దిష్ట గడువులోగా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీసి కుటుంబ సభ్యులకు అప్పగించేలా కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సహాయక చర్యల్లో ఎటువంటి ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ సూచనలు చేయాల్సి ఉంటుంది. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం సుమారు రెండు నెలలుగా సహాయక చర్యలు కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## అనుమతుల్లేకుండా చెట్లు కొట్టివేసినట్లైతే సీఎస్ సహా అధికారులంతా జైలుకే...

- తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందన్న అమికస్ క్యూరీ
- ఆ చట్ట ప్రకారమే చెట్ల నరికివేత చేపట్టినట్లు కోర్టుకు వివరణ
- కంచ గచ్చిబౌలి భూముల్లోని చెట్ల నరికివేతపై సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ఆ భూముల్లో చెట్ల నరికివేతపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అనుమతులు తీసుకోకుండా చెట్లను కొట్టివేసినట్లు తేలితే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సహా సంబంధిత అధికారులు అందరినీ జైలుకు పంపిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై బుధవారం జరిగిన విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.చెట్లు కొట్టేసే ముందు 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారా లేదా స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయ్ తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని ప్రశ్నించారు. చట్ట ప్రకారం అనుమతులు తీసుకున్నాకే జామాయిల్ తరహా చెట్లు, పొదలను తొలగించినట్లు సింఘ్వీ కోర్టుకు తెలిపారు.



తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ చట్టం ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు.రూ.10వేల కోట్లకు మార్టిగేజ్ చేశారని సీఈసీ నివేదికలో పొందుపరిచిన వివరాలను అమికస్ క్యూరీ కోర్టు దృష్టికి తీసుకురాగా, చెట్ల నరికివేతకు అనుమతులు తీసుకున్నారా లేదా అనేదే తమకు ముఖ్యమని, ఆ భూముల మార్టిగేజ్ విషయం తమకు అనవసరమని జస్టిస్ బీఆర్ గవాయి తేల్చి చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశిస్తూ కేసు విచారణను మే 15వ తేదీకి వాయిదా వేసింది.

## మూడు రోజుల పాటు మోస్తరు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాగల మూడు రోజులు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, సిద్దిపేట, జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబాబాద్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్ తదితర జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం

# అగ్ని ప్రమాద కుటుంబం కు సహాయం అందించిన దైద రవీందర్

నకిరేకల్ ఏప్రిల్ 16( నిజం చెపుతాం) నకిరేకల్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది . దీనిని గుర్తించిన స్థానికులు ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయగా అగ్నిమాపక సిబ్బంది మంటను అదుపు చేశారు ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ ఆ కుటుంబ యజమాని కృష్ణను తన భార్య పిల్లలను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు



# వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- త్వరలో డిసిసిబి బ్రాంచ్,ప్రారంభోత్సవం,పిఎసిఎస్ భవనానికి శంకుస్థాపన**

**- డిసిసీబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**



సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 16,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి స్థానిక పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపురం మండలం పిఏసిఎస్ జిల్లాలోనే అగ్రగామిగా ఉందన్నారు. త్వరలో మండల కేంద్రంలో డిసీసీబీ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభోత్సవంతోపాటు పిఏసిఎస్ భవనం పునర్నిర్మానం చేస్తామన్నారు. రాష్ట్రంలో నలగొండ డిసిసిబి రెండవ స్థానంలో నిలిచిందన్నారు. సకాలంలో రైతులకు పంట రుణాలు,దీర్ఘకాలిక రుణాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు గిట్టుబాటు ధర,ఏకకాలంలో రుణమాఫీ,రైతులకు సన్న వడ్లకు బోనస్ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ సురేష్ నాయక్,మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు బొడ్డు పెల్లి గాలయ్య,బానోత్ కిషన్ నాయక్,పారిజాత,శంకర్,మండల రైతులు మాజీ ఎంపీపీ బుజ్జి,మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,ముద్దంగుల నరసింహ,మునగాల రమణారెడ్డి,బిక్షపతి నాయక్,కుక్కల నరసింహ,ఉప్పల లింగస్వామి,మండల పార్టీ అధ్యక్షుడు శీను నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ,ఏపూరు సతీష్,గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రారెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు,మండల యూత్ అధ్యక్షుడు రెడ్యానాయక్,సిలివేరు శంకర్,తదితరులు,పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథక వంట సామగ్రి అందజేత

డిండి (గుండ్లపల్లి) ఏప్రిల్ 16 నిజంచెపుతాం: డిండి మండల పరిధిలోని 24 ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా వంట పాత్రలను మండల విద్యాధికారి గోప్యా నాయక్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల రిసోర్స్ కేంద్రం నుండి అందజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు వచ్చి వారి పాఠశాల కేటాయించినటువంటి వంట సామాగ్రిని తీసుకుపోవడం జరిగింది ఈ కార్యక్రమం మధ్యాహ్న భోజన పథకం పాఠశాల అవసరాలను సకాలంలో తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీ వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ సి ఓ , సైదులు, సీసీఓ సరిత, వివిధ పాఠశాలలకు



చెందినప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి రామారావు, పవన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 18న ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

వలిగొండ ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మండలానికి చెందిన ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల హక్కులకై గత 7సంవత్సరాలుగా చాలా సార్లు ప్రభుత్వానికి తెలిపే విధంగా ఎన్నో



కార్యక్రమాలు చేపట్టారన్నారు. జూన్ 2 వరకు ఉద్యమకారులను గుర్తించి మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, 250 గజాల ఇంటి స్థలాన్ని, 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని ఏప్రిల్ 21 ఉద్యమకారుల ప్లీనరీ నిర్వహిస్తున్నారని ఉద్యమకారులు తమ వద్ద ఉన్న ఉద్యమ చరిత్రకు సంబంధించిన ప్రతులను జిరాక్స్ తీసుకొని ఏప్రిల్ 18న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# వివిధ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

**- వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

చౌటుప్పల్,ఏప్రిల్ 16(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలోని ఎస్.లింగోటం, నేలపట్ల,మందోల్ల గూడెం, మల్కాపురం, అల్లాపురం,ఎనగంటి తండ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఎమ్మార్వో హరికృష్ణ, ఏఈఓ నాగరాజు,ఏసీ నాయక్,ఉప్పు భద్రయ్య,చెన్నగోని అంజయ్య గౌడ్,వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు,ఢిల్లీ చంద్రకళ,చప్పిడి సంజీవరెడ్డి,ఎండి గౌస్ ఖాన్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,బోయ వెంకట్,నాయకులు, కాసర్ల,శ్రీనివాస్ రెడ్డి, పాశం సంజయ్ బాబు,అర్ధ వెంకట్ రెడ్డి,గోపబోయిన మహేష్ యాదవ్,తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,సీనియర్ నాయకులు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

మోటకొండూరు: ఏప్రిల్ 16(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఆలేరు మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఛలో వరంగల్ ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలంటూ..మోటకొండూరు మండల కేంద్రంలో ఈ నెల 19వ తేది శనివారం రోజున ఉదయం10 గంటలకు మోటకొండూరు పట్టణంలోని స్థానిక మహాలక్ష్మి గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పన్నాల అంజి రెడ్డి,మోటకొండూరు పట్టణ యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, ఆలేరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జీవలికపల్లి వెంకటేష్,నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు నల్ల జాంగిర్,బిఆర్ఎస్ మండల నాయకులు బోలగాని




లక్ష్మీనారాయణ,పోతుకంటి బిక్షపతి,రేగు చంద్రం,బొట్ల ప్రశాంత్,వంగపల్లి నరేష్, కొల్లూరి రాజు,రేగు అయిలయ్య,నాంపల్లి భాను,కొల్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా వీడ్కోలు సమావేశం






ఆలేరు ఏప్రిల్ 16 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీనియర్ విద్యార్థుల కు ఫస్ట్ మరియు సెకండ్ ఇయర్ విద్యార్థులు మంగళవారం రోజు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లేశం అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి తగిన సూచనలు చేసారు. కళాశాల ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.రవిందర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇక్కడితో చదువు ఆపకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలని అప్పుడే వారి చదువుకు ఒక సాఫల్యత ఏర్పడుతుందని తెలిపారు. డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో,క్రమశిక్షణ తో ఎలా విజయాన్ని అందుకోవచ్చు,డబ్బుకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వాలి అలాగే ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రుల ఆశయాలను విద్యార్థులు ఎలా నెరవేర్చవచ్చో తెలిపారు. డాక్టర్ సిఎచ్ జానయ్య స్టాఫ్ క్లబ్ సెక్రటరీ విద్యార్థులకు ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాదించడానికి అవసరమైన మెలకువలను సూచించారు. వినందకుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ జువాలజీ మాట్లాడుతూ ఈ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచుకోవడములో విద్యార్థులు తగిన సహకారం అందించాలని తెలిపారు. డాక్టర్ ఎన్.ముత్యాలు,ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఉన్నతమైన లక్ష్యసాధన కోసం ఎలా కృషి చేయాలో సూచించారు. ఎం.విద్యాసాగర్ కామర్స్ లెక్చరర్ మాట్లాడుతూ ఉద్యోగ సాధన,ఉద్యోగం అవశ్యకత గురించి వివరించారు. ఎం.బాలరాజు కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ కళాశాల అభివృద్ధి కి విద్యార్థులు భవిష్యత్తులో తగిన సహకారం అందించాలని తెలిపారు. ఈ వీడ్కోలు సమావేశం లో డాక్టర్ ఎన్ సి సౌజన్య,డాక్టర్ జ్యోతి,శ్రీమతి నాగమణి,కర్ణాకర్ జేకేసీ మెంటార్,ఉదయ్,భాస్కర్ సీనియర్ అసిస్టెంట్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. విదార్థులు మాట్లాడుతూ తమకు ఈ కళాశాలతో,ఇక్కడి స్టాఫ్ తో ఉన్న అనుబంధాన్ని,అభిమానాన్ని చెబుతూ కన్నీళ్ల పర్యంతమయ్యారు. కళాశాలలో ఏర్పాటు చేసిన నృత్య,సాంస్కృతిక ప్రదర్శనలు వీడ్కోలు సమావేశాన్ని అలరించాయి.

# ఎంఏ ఏజాజ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

ఆలేరు ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)ఏఐసీసీ,పిసిసి,డిసిసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆలేరు మున్సిపాలిటీ లోని 10వ వార్డు లో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాజ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ను జై బాపూ. జై బీమ్..జై సంవిధాన్...నిర్వహించడం జరిగింది.గత 15 రోజులుగా ఆలేరు మున్సిపాలిటీలోని 12 వార్డ్ లలో సహకరించిన పార్టీ నాయకులు కార్యకర్తలు లకు పేరుపేరు నా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి,ఎండి.జైనుద్దీన్,ఎగ్గిడి యాదగిరి,కల్వకుంట్ల లోకేష్,జూకంటి సంపత్,కాసుల భాస్కర్,అంగిడి ఆంజనేయులు,ఆలేటి పాండు,దూడల రాజశేఖర్,మహేష్,ఎండి.జావిద్,మన్యం సంతోష్,సుక్క రామస్వామి,సుక్క సుధాకర్,సుక్క పరుశరాములు,సుక్క కృష్ణ,కోనాపురం కరుణాకర్,గుండెపు ఉదయ్,చింత కరుణాకర్,కల్లెపు ఉపేందర్,సంఘీ రాజు,సుక్క పరుశరాములు,కోనాపురం పవన్ తదితరులు పాల్గొన్నారు.




# ఐకెపి వరి ధ్యానం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య





మోటకొండూరు: ఏప్రిల్ 16(నిజం చెపుతాం) మోటకొండూరు మండలపరిధిలోనిఇక్కుర్తి,దిలావర్పూర్,కాటేపల్లి,కొండాపూర్,కదిరేని గూడెం గ్రామాలలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తూ..రైతులు ధాన్యము అమ్మిన వెంటనే రైతుల ఖాతాలో పడే విధంగా చర్యలు తీసుకొంటుంది. ఎవ్వరు కూడా దళారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపో వద్దని,అందరు కూడా ఐకెపి సెంటర్స్ లోనే ధాన్యమును అమ్మాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్,మోటకొండూరు ఎం.పీ.డి.ఓ ఇందిర మేడం, ఏ.పి.ఎం సత్యనారాయణ, ఆర్ఐ రామారావు,మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత,సీసీలు మల్లేష్,సంతోష,ఏ.ఈ.ఓలు,ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు,వివోఏలు ఐకెపి కొనుగోలు కేంద్రాల కమిటీ మెంబర్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి**

మోటకొండూరు: ఏప్రిల్ 16(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన గుండేటి నర్సమ్మ ఇటీవల మరణించారు. ఆమె కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి రెడ్డి సహకారంతో



50 కేజీల బియ్యాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పుల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి,పంజల పెంటయ్య,నునేముంతల సంతోష్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఏకు సంతోష్ రెడ్డి,కొండాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కుంటుబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చౌటుప్పల్,ఏప్రిల్ 16(నిజం చెపుతాం): పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఎస్.లింగోటం, నేలపట్ల,మందోళ్ల గూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గార్లు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని,ప్రభుత్వ మద్దతు ధర ఏ-గ్రేడ్ 2320/-,బి-గ్రేడ్ 2300/- రూపాయలను పొందాలని తెలియజేశారు.రైతులు తమ ధాన్యంలో తాలు, పెద్ద,రాళ్లు లేకుండా శుభ్రపరుచుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం కల్పించామని తెలిపారు.తేదీ 17. 04.2025 రోజున ఉదయం 8.00 మసీదు గూడెం,8:30 నక్కలగూడెం,9:00 గంటలకుపెద్ద కొండూరు10:30 గంటలకు ఏఎంసి చౌటుప్పల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు సంఘ అధ్యక్షులు తెలిపారు.ఆయా గ్రామాల రైతులు కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పాల్గొనాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వెంటనే కాంటాలు వేయించి,కాంటాలు వేసిన బస్తాలు కేటాయించిన రైస్ మిల్లుకు పంపనున్నట్లు తెలిపారు.నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు డైరెక్టర్స్ గార్లను, పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల



వ్యవసాయ అధికారి ఎం.నాగరాజు,పిఏసిఎస్ డైరెక్టర్లు బోరెం నర్సి రెడ్డి, పబ్బతి వెంకటయ్య మరియు ఏఎంసి డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, చప్పిడి సంజీవరెడ్డి,ఢిల్లీ చంద్రకళ బోయ పాండు,మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి,చెన్నబోయిన వెంకటేశం,గిర్కటి నిరంజన్ గౌడ్,ముప్పిడి శీను,వెలగ రాజశేఖర్ రెడ్డి,పాశం సంజీవ,బోరం ప్రకాష్ రెడ్డి,కోడెం రాములు,కొత్త పర్వతాలు,చిన్నం బాలరాజు,పబ్బతి ఆంజనేయులు,బొడిగ ఆనంద్ గౌడ్,యాట యోగానందం,బీమిడి ప్రదీప్,బొమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాఘవ రెడ్డి,బాతరాజు లింగస్వామి,బాతరాజు యాదయ్య,బిప్రతాప్ రెడ్డి,తూర్పింటి యాదయ్య,పల్చం రమేష్,కార్యదర్శి వై రమేష్,ఏఈఓ శంకరయ్య,ఆయా గ్రామాల రైతులు ఇన్చార్జులు,పి. నరేష్,శ్రీశైలం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం ప్రారంభం కానీ ఐకెపి సెంటర్

**-వెల్వర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి**

**-మండల రైతు సంఘం డిమాండ్**

వలిగొండ ఏప్రిల్ 16 (నిజం చెపుతాంమండల పరిధిలోని వెలువర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ప్రారంభం కావాల్సిన కేంద్రానికి బార్దాన్, కాంటాలు సంబంధిత పరికరాలు సంబంధిత అధికారులు చేరవేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని విక్రయించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఐకెపి అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా కేంద్రం ప్రారంభం కాలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం



నాయకులు కలుకూరి ముత్యాలు, కంచర్ల మధుసూదన్ రెడ్డి, మల్లం లక్ష్మయ్య, బొడిగె నరసింహ, కలుకూరి నరసింహ, వేముల మణికాంత్, బాలకృష్ణ, గంగాధారి చంద్రయ్య, భాగ్యమ్మ, స్వరూప, మంగమ్మ, నరసమ్మ, పూలమ్మ తదితరులు ఉన్నారు.

# ఈనెల 27న వరంగల్ లో జరగబోయే కేసీఆర్ బహిరంగ సభ విజయవంతం చేయాలి

**- 2వ రోజుకు చేరుకున్న పాదయాత్ర**

**- పాదయాత్ర చేస్తున్న వారిని సన్మానించి మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్**

చౌటుప్పల్,ఏప్రిల్ 16(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం,యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన వరంగల్లో జరగబోయే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని వేములకొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయం నుండి తెలంగాణలో అతి పెద్ద అలయమైన యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ ఆలయం వరకు నిర్వహించిన పాదయాత్రలో భాగంగా రెండవ రోజుకు చేరిన పాదయాత్రలో చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ పాల్గొని బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ ను శాలువాతో సన్మానించి సంఘీభావం తెలిపారు.వారితో



పాటు బి.ఆర్.ఎస్వి నారాయణపురం మండలం అధ్యక్షులు అడెపు సురేష్ కుమార్, బిఆర్ఎస్వి నాయకులు నక్క సుదీర్,తరుణ్ నాయక్,శేఖర్ గంగాదేవి శివ,చుక్క స్వామి, శ్రీకాంత్,తదితరులున్నారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పారిశుధ్య కార్మికులపై మొండి వైఖరి విడనాడాలి






**- ఆప్కాస్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలి**

**- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్.**

కాకినాడ, ఏప్రిల్ 16 (నిజం ప్రతినిధి): ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా జిల్లా లేబర్ కార్యాలయం నుండి కొండయ్య పాలెం సెంటర్, శారదా దేవి గుడి మీదుగా కమిషనర్ కార్యాలయం వద్దకు ర్యాలీ ప్రదర్శన జరిగింది. ఆప్కాస్ కార్మికులకు వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపచేయాలని, కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంవత్సరకాలం పూర్తి కాకమునుపే మున్సిపల్ కార్మికులపై మొండి వైఖరి ప్రదర్శిస్తుందని ఆయన విమర్శించారు. ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయబోగా ఏ విధమైన నోటీసులు మంజూరు చేయకుండా 60 సంవత్సరాలు నిండిన కార్మికులను కాకినాడ కార్పొరేషన్ లో 13 మంది నుండి విధులకు నిలుపుదల చేయడమైనదని దానికి నిరసనగానే ఈరోజు కాకినాడ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేస్తున్నామని ఆప్కాస్, కాకినాడ స్పెషల్, టాయిలెట్ వర్కర్స్ తదితర కార్మికులకు రిటైర్మెంట్ వయసు పర్మనెంట్ ఎంప్లాయ్ వలే 62 సంవత్సరాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పూర్తిస్థాయిలో వర్తింపచేయాలని, రిటైర్మెంట్ అయినా లేదా మృతి చెందిన వారి కుటుంబీకులకు మొదట ప్రాధాన్యతగా వారికిఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని, మురికి కాలవలు తీయడం ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు తుపాకుల లక్ష్మీనారాయణ, శ్రామిక మహిళా ఫారం నాయకురాలు పద్మ, బంగారు రాజేష్, బొబ్బిలి ఈశ్వరరావు, కౌలు శ్రీను, సత్యనారాయణ, లక్ష్మణ్, జనిపల్లి అప్పన్న, కటారి సత్యనారాయణ, ములికి సత్యనారాయణ, నిమ్మకాయల ఈశ్వరరావు, బంగారు హరికృష్ణ, రాళ్లపూడి వెంకన్న బాబు, బండి అప్పన్న తదితర 14 సర్కిల్లో ఉన్న మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.

# నేడు జరగవలసిన డిగ్రీ పరీక్షలు మళ్లీ బహిష్కరణ





**- తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి వినతి**

**- ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 16(నిజం చెపుతాం)ఈ నెల 17వ తేదీ నుండి జరగవలసిన పరీక్షలు మళ్లీ బహిష్కరిస్తున్నట్లు ఫీజు రియంబర్స్మెంట్ విడుదలయ్యే వరకు పరీక్షలు కొనసాగించలేమని తేల్చి చెప్పిన తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ అఫ్లియేటెడ్ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి వినతి. తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పిజీ కళాశాలలకు గత మూడు సంవత్సరముల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రానందున ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేమిటి అసోసియేషన్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...ప్రవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలు కేవలం ప్రభుత్వం చెల్లించే రియంబర్స్మెంట్ మీదనే ఆధారపడి ఉన్నందున, వేరే ఇతర ఫీజులు లేని కారణంగా,గవర్నమెంట్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం వలన యాజమాన్యాలు ఈ మూడు సంవత్సరాల నుండి వివిధ మార్గాల ద్వారా అప్పులు చేసి కళాశాలలు నిర్వహించడం,చేసిన అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి అనేకమార్లు ఎమ్మెల్యేలకు,మంత్రులకు,ఉప ముఖ్యమంత్రికి,ముఖ్య మంత్రికి మా పరిస్థితి విన్నవించినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోవడం వలన మేము ఎన్నో ఆందోళనలు చేసినా కూడా ఈ ప్రభుత్వంలో ఎటువంటి కదలిక రాలేదు అని అన్నారు. స్వయంగాప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకృష్ణా రెడ్డి,కూడా మా పరిస్థితిని గమనించి సమస్యను పరిష్కరించే దిశగా వారు చేసిన ప్రయత్నాలు కూడా విఫలం అవడం తెలిసిందే అని అన్నారు.ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...పరిస్థితులలో యాజమాన్యాలందరూ కూడా ఆర్దికపరమైన ఇబ్బందులతో వ్యవస్థలను నడపలేని స్థితిలో భవన యజమానులు సహకరించక తప్పని పరిస్థితిలో రెండు మూడు మరియు ఆరవ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించలేమని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలు నిర్వహించలేమని నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వానికి ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా ఆయా యూనివర్సిటీ పరిధిలోని యాజమాన్యాలు సంఘాలు మెమోరాండం ఇవ్వడం జరిగింది. కావున మా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటీ వారు యాజమాన్యాలపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకుని ప్రభుత్వం వారికి మా పరిస్థితి వివరించి వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు తగిలి చొరవ తీసుకొని బకాయిలు విడుదల అయిన అనంతరమే పరీక్ష నిర్వహించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి విన్నవించినారు. ఈ సమావేశమునకు హాజరైన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యం సభ్యులు మరియు రాష్ట్ర ప్రైవేట్ అఫిలియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రటరీ యాద రామకృష్ణ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రెసిడెంట్ మారం నాగేందర్ రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్,సెక్రటరీ మైలారిశెట్టి సైదారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమంతు యాదవ్, స్టేట్ ఈసీ మెంబర్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్ కి, రిజిస్ట్రార్ అలవాల రవి మరియు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఉపేందర్ రెడ్డికి పరీక్షలు నిర్వహించలేమని వినతి పత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ అఫిలియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రెసిడెంట్ మారం నాగేందర్ రెడ్డి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్,సెక్రటరీ మైలారిశెట్టి సైదారావు, భాస్కరరావు,మహేందర్ రెడ్డి,సైదా రావు, జానయ్య యాదవ్, మెందు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

వలిగొండ ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)ఐఎన్టియుసి ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వలిగొండ మండల ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు 3 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఫీల్డ్ అసిస్టెంట్ల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశపాక వెంకటేష్, మండల అధ్యక్షుడు కల్యూర్ కిష్టయ్య, పద్మ, గణేష్, పరశురాం, కుమారస్వామి, లింగయ్య పాల్గొనడం జరిగింది.



# ఆర్థిక ఇబ్బందుల వలన దివిస్ ఉద్యోగి ఆత్మహత్య

చౌటుప్పల్,ఏప్రిల్ 16(నిజం చెపుతాం): ఆర్థిక ఇబ్బందులు తాళలేక దివిస్ ఫార్మా లో పనిచేస్తున్న ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బుడ్డవరం గ్రామం,గన్నవరం మండలం,కృష్ణాజిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పందేటి చలపతిరావు(38) అంకిరెడ్డిగూడెంలో గల దివిస్ ఫార్మా కంపెనీలో కంపెనీలో హెల్పర్ గా,గత 20 సంవత్సరాలు గా పనిచేస్తూ,చౌటుప్పల్ పట్టణంలోని గణేష్



నగర్ లో తన భార్య పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు.తేదీ 15.04.2025 నాడు రాత్రి 8 గంటల సమయంలో ఆర్థిక ఇబ్బందుల వలన మనస్థాపానికి గురై జీవితం పై విరక్తి చెంది ఉరివేసుకొని చనిపోయినాడు.ఈ సంఘటనపై ఫిర్యాదు దారుడైన మృతుని తండ్రి పందేటి వీరరాజు తన కుమారుని మరణానికి గల కారణాలు తెలియదని,ఈ సంఘటనపై విచారణ చేసి న్యాయం చేయాలని, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిశారు.దీనిపై పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత





**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

కాకినాడ, ఏప్రిల్ 16 (నిజం ప్రతినిధి):ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రెవెన్యూ, ఎన్నికల శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.మల్లి బాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జి వేమవరంలో అరాచకం సృష్టిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 16: –కాకినాడ జిల్లాలోని తాళ్లరేవు మండలం జి వేమవరం గ్రామంలో భయాన్ని, అరాచకాన్ని సృష్టిస్తున్న అనుకూలి నరసయ్య, అనుకూలి బాబురావు (బాబ్జి), అనుకూలి శ్రీనివాస్ అనే వ్యక్తులపై చర్యలు చేపట్టాలని కోరుతూ సూరంపూడి నూకరత్నం, సూరంపూడి అర్జునరావు దంపతులు బుధవారం జిల్లా కలెక్టర్ను కలిసి వేడుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్, అయినవిల్లి నారాయణ, వాసంశెట్టి భీమరాజుల ఆధ్వర్యంలో జి వేమవరంలో జరిగిన భయకంపిత సంఘటనపై వివరించారు. నరసయ్య, బాబ్జి, శ్రీనివాస్ అనే వ్యక్తులు నూక రత్నంనకు చెందిన ఇంటి బయట నుంచి రాకూడదని ఇది తమ స్థలమంటూ గొడవలు చేస్తున్నారన్నారు. ఈ స్థలంలో ప్రభుత్వం 20 ఏళ్ల క్రితమే సిమెంట్ రోడ్డు వేసినా నాటి నుంచి ఏ విధమైన గొడవలు జరగలేదని కానీ ఫిబ్రవరి నెల నుంచి ఈ ముగ్గురు ఈ స్థలం నాది అంటూ దౌర్జన్యం చేసి గొడవలు సృష్టించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై కోరంగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా వారు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. వారం రోజుల క్రితం రాత్రి సమయంలో వారు కత్తులు, కర్రలతో దాడి చేసి మిమల్ని చంపేస్తామంటూ బెదిరించారన్నారు. వారు సైకో మాదిరిగా వ్యవహరిస్తూ కత్తులు, కర్రలు చూపిస్తూ భయ భ్రాంతులు చేస్తున్న వీడియోలను చూపించారు. వీరిపై పోలీసులు కేసులు నమోదుకు నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. తక్షణమే నరసయ్య, బాబ్జి, శ్రీనివాస్ అనే వ్యక్తులను అరెస్టు చేయాలని అరెస్టు చేసి జి వేమవరం గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనుసూరి రాజకుమారి, చింతపల్లి చంద్ర శేఖర్, గండి అనిల్, పెంకే సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై డాక్టర్ నాయక్



ఆదోని ఫిబ్రవరి 16 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) ఇస్వీ పోలీస్ స్టేషన్ కొత్త ఎస్సైగా హెచ్ డాక్టర్ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ఇస్వీ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు బుధవారం పలువురు నాయకులు కలిసి సన్మానించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇస్వీ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలను చేపట్టినా అలాంటి వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు గ్రామాలలో ప్రజలు ప్రశాంతమైన వాతావారణంలో జీవించాలని గొడవలకు దూరంగా ఉండాలని అన్నారు చిన్నచిన్న వాటికి గొడవలు పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు ఎవరైనా అనవసరమైన గొడవలను సృష్టిస్తే అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతామని అన్నారు ఎవరికైనా అన్యాయం జరిగితే దైర్యంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు

## అన్నం భగవంతుని స్వరూపం



**- జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు**

మచిలీపట్నం,ఏప్రిల్16,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.శ్రీ రామ నవమి వేడుకలు పురస్కరించుకొని మచిలీపట్నం లోని పోలీస్ సంక్షేమ సంఘం కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన అన్న సమారాధనను జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం భగవంతుని స్వరూపం అని,అన్నాన్ని ప్రతివక్కరు గౌరవించాలని అన్నారు.పట్టణంలోని పోలీస్ రామాయణ మందిరంలో కొన్ని దశాబ్దాలుగా శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వ హిస్తుండటం గొప్ప విషయమని ప్రశంసించారు.అంతే కాకుండా కుల,మతాలకు అతీతంగా ఈ వేడుకలు చేసుకోవటం అభినందనీయం అని అన్నారు.భగవంతుని సేవలో పాల్గొన్నందుకు తనకు వ్యక్తిగతంగా ఎంతో ఆనందంగా వుందనీ,పోలీస్ శాఖలోని సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో ఇక్కడకు రావటం,వారితో కలిసి అన్నసమారాధన లో పాల్గొనటం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి.నాయుడు, ఏ.ఆర్. డి.ఎస్పీ.వెంకటేశ్వర రావు,తదితర పోలీస్ అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కష్టాన్ని, ఆలోచనల్ని అధికారులు గుర్తించకపోతే ఎలా? : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- సమస్య పరిష్కరించకుండా చేసినట్లు ప్రజల్ని నమ్మించి చంద్రబాబు కష్టంపై నీళ్లు చల్లకండి: ప్రత్తిపాటి**

**- కేవలం దోపిడీ కోసమే గత పాలకులు ఒక్క మండలంలో 17 వేల ఎకరాల రైతుల భూముల్ని నిషేధిత భూముల్లో చేర్చారు : ప్రత్తిపాటి**

**- తమ సమస్యను రైతులు గుర్తించే వరకు అధికారులు ఉదాసీనంగా ఉంటే ఎలా? : ప్రతిపాటి**

**- ప్రజాసమస్యల పరిష్కారవేదికలపై ప్రజలిచ్చే అర్జీల పరిష్కారంపై అధికారుల తీరుపై అసహనం వ్యక్తంచేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**- ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన %ూ%-4 సత్ఫలితాలు ఇవ్వాలంటే ప్రవాసాంధ్రులు మార్గదర్శులుగా మారాలి : ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 16గత ప్రభుత్వ భూ తప్పిదాలు.. రెవెన్యూ సమస్యలు నేడు రైతుల మెడకు చుట్టుకొని వారిని ఇబ్బంది పెడుతున్నాయని, ప్రజల సమస్యల్ని సరైన విధంగా పరిష్కరించకుండా, చేసినట్లు ప్రభుత్వాన్ని నమ్మించే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల్ని అధికారులకు తెలియచేస్తామని, అలానే మీ దృష్టికి కొన్ని సమస్యలు వస్తాయని, అవన్నీ కచ్చితంగా పరిష్కరించబడితేనే మీకు, మాకు, ప్రభుత్వానికి ప్రజల్లో మంచిపేరు వస్తుందనే వాస్తవాన్ని అధికారయంత్రాంగం గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు.నాదెండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న మాజీమంత్రి దృష్టికి రైతులు తమ భూములు నిషేధిత జాబితాలో చేర్చడంపై ఫిర్యాదు చేశారు. రైతులు తెలియచేసిన సమస్యపై ప్రత్తిపాటి తీవ్రంగా స్పందించారు. అప్పటికప్పుడే 17వేల ఎకరాల నిషేధిత జాబితాపై పల్నాడు కలెక్టర్ని ఫోన్ లో సంప్రదించిన ఆయన సమస్యపరిష్కారంపై దృష్టి పెట్టి, రైతులకు న్యాయంచేయాలన్నారు. మాజీమంత్రి సూచనపై స్పందించిన కలెక్టర్, పూర్తి సమాచారం తెలుసుకొని సమస్య పరిష్కారానికి అన్నిచర్యలు తీసుకుంటానని చెప్పారు. కేవలం దోపిడీ కోసమే 17 వేల ఎకరాల రైతుల భూములు నిషేధిత జాబితాలోకి చేర్చారు..గత ప్రభుత్వం చేసిన అసమగ్ర, అసంబద్ధ భూ సర్వేవల్ల ఒక్క నాదెండ్ల మండలంలోనే రైతుల భూములు 17 వేల ఎకరాలు నిషేధిత భూముల జాబితాలోకి (22ఏ, ఇనామ్) చేర్చబడ్డాయని, రైతులు సమస్యను గుర్తించేవరకు అధికారులు ఏంచేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుల సమక్షంలోనే ప్రత్తిపాటి సమస్యను పల్నాడు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నిషేధిత జాబితాలో చేర్చడంతో భూములు సాగుచేసుకోవడానికి అసలు హక్కుదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి కలెక్టర్ ను కోరారు. సమస్యను మండలస్థాయి అధికారులు గుర్తించకపోవడంపై ప్రత్తిపాటి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇంత తీవ్రమైన సమస్యపై అధికారులు దృష్టి పెట్టకపోతే ఎలాగన్న ఆయన మూలాల్లోకి వెళ్లి, పరిష్కారమార్గాలు వెతకాలని యంత్రాంగానికి సూచించారు. తీవ్రమైన సమస్యలు పరిష్కరిస్తేనే అధికారుల పనితీరు ఏంటో ప్రజలకు తెలుస్తుందని, ఉదాసీనంగా వ్యవహరించకుండా తక్షణమే సమస్యపై తక్షణమే దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి ఆదేశించారు. సమస్యలు పరిష్కరించకుండా చేసినట్టు నివేదికలు పంపడం సరైన పద్ధతి కాదు...ఒక ప్రణాళిక, సరైన ఆలోచన లేకుండా కేవలం మొక్కుబడిగా గత పాలకులు చేసిన భూ సర్వే రాష్ట్రవ్యాప్తంగా సమస్యల్ని తీసుకొచ్చిందన్నారు. జరిగిన దాని గురించి ఆలోచించకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి మనమేం చేయాలనే దానిపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలు ఇచ్చే అర్జీలను బుట్టదాఖలు చేస్తే సహించేది లేదని, అలానే సమస్యల్ని సరిగ్గా పరిష్కరించకుండా, పరిష్కారం చేసినట్టు ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి నివేదికలు పంపడం ఎంతమాత్రం సరైన పద్ధతి కాదని ప్రత్తిపాటి అధికారయంత్రాగానికి స్పష్టంచేశారు.ప్రజలకు న్యాయం చేస్తేనే అధికారులకు, ప్రభుత్వానికి ప్రజల్లో మంచిపేరు..చేయగలిగే పనులు చేయకుండా, కాలయాపనతో ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేయవద్దని, చంద్రబాబు కష్టాన్ని అధికారులు కూడా అర్థం చేసుకోవాలని ప్రత్తిపాటి హితవుపలికారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని తెలిసి, ప్రజలు పనులు మానుకొని దూరాభారాల్ని భరిస్తూ తమ సమస్యలు పరిష్కరిస్తారనే నమ్మకంతో వస్తారని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. సాంకేతిక ఇబ్బందులు, క్షేత్రస్థాయి సమస్యలున్నా.. వాటిని అధిగమించే ప్రయత్నం చేయాలన్నారు. గ్రీవెన్స్ అంటే తమ సమస్యలు కచ్చితంగా పరిష్కారం అవుతాయనే నమ్మకం, విశ్వాసం ప్రజల్లో కలిగేలా అధికారులు వారికి న్యాయం చేస్తేనే మీతోపాటు పాలకులకు మంచిపేరు వస్తుందని మాజీమంత్రి స్పష్టం చేశారు. అనధికార లే అవుట్లను ఉపేక్షించవద్దు..అనధికార లే అవుట్లను ఉపేక్షించేది లేదని, ప్రజల్ని మోసగించి తాము లబ్ధిపొందుదామనే వారిని ఉపేక్షించడం ఎంతమాత్రం సరైంది కాదని ప్రత్తిపాటి అధికారులకు స్పష్టంచేశారు. నియోజకవర్గంలోని అనధికార లే అవుట్లను ప్రత్యేక డ్రైవ్ ద్వారా గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. నిబంధనల ప్రకారం లే అవుట్లు వేసి, మార్గదర్శకాల ప్రకారం అన్నివసతులతో అభివృద్ధి చేస్తే ప్రజలు ఎందుకు ఫిర్యాదు చేస్తారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పేద కుటుంబాల్ని ఆదుకోవడం .. బాధ్యతగా భావించండి...విదేశాల్లో ఉండేవారు పేద కుటుంబాలను దత్తత తీసుకొని పేదల జీవితాలు మార్చడమనే గొప్ప ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,











దాన్ని వివిధ రంగాల్లో స్థిరపడి, ఆర్థికంగా బలపడిన వారు తమ బాధ్యతగా భావించాలని ప్రత్తిపాటి తెలిపారు. గ్రామాలకు చెందిన ప్రవాసాంధ్రులు తమఊళ్లలో ఉండే పేదలకు చేయాల్సిన సాయం చేయాలని, అప్పుడే ముఖ్యమంత్రి తలపెట్టిన %ూ%-4 విధానం సత్ఫలితాలు ఇస్తుందన్నారు. ఒక్కొక్కరు ఒకటి నుంచి 2 లేదా3 కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. పేద కుటుంబాలను దత్తత తీసుకునేవారిని ముఖ్యమంత్రికి పరిచయం చేసి, వారికి తగిన గుర్తింపు వచ్చేలా చూస్తానని ప్రత్తిపాటి తెలిపారు. అధికారులు ఇతర సిబ్బంది తమపనితీరు మార్చుకోకుంటే చర్యలు తీసుకుంటాను...నియోజకవర్గంలోని రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్.. ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది తమ పనితీరు మార్చుకోవాలని, ప్రజల నుంచి కూటమి నాయకులు నుంచి ఫిర్యాదులు వస్తే వారిపై చర్యలు తీసుకుంటానని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజాప్రతినిధులైన తామైనా.. అధికారులైనా ప్రజలకు సేవచేయడానికే ఉన్నామనే వాస్తవాన్ని విస్మరించడం ఎవరికీ మంచిదికాదని ప్రత్తిపాటి హితవుపలికారు. కార్యక్రమంలో అధికారులు తహశీల్దార్ రమణ, ఎంపీడీవో స్వరూప రాణి, ఎంపీపీ తలతోటి రాణి, విద్యుత్ ఏ.డి కొండలు, సి.ఐ సుబ్బానాయుడు, నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, నల్లమోతు హరిబాబు, మొగిలి నాగలక్ష్మి, గంగా శ్రీనివాసరావు , హిమవంత్ రావు, కందుల రమణ, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వయోజనులందరిని అక్షరాసులుగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు

కాకినాడ, ఏప్రిల్ 16 (నిజం ప్రతినిధి): వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ లో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ( యు ఎల్ ఎల్ ఏ ఎస్) ఉల్లాస్ పథకంపై జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంలో భాగంగా ఉల్లాస్ పథకాన్ని రూపొందించిందన్నారు. దేశంలో100 శాతం అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువుకొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, మరియు ఆర్థిక విద్యను వాలంటీర్ టీచర్ ద్వారా అందించడమే ఉల్లాస్ పథక లక్ష్యమని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా 2025–26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని నిరక్షరాస్యులను గుర్తించడానికి జిల్లాలోని 7 మున్సిపాలిటీలు, 20 మండలాలలో 26014 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్వాడి ఆయాలు, హెల్పర్స్, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్ మన్ లు,తదితరులపై దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. ఈనెల 24 వరకు డిఆర్డిఏ, మెప్మా క్లస్టర్ కోఆర్డినేటర్, విలేజ్ ఆర్గనైజేషన్,రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యుల సర్వే చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. డీఆర్డీఏ, జిల్లా విద్యాశాఖ, ఐసిడిఎస్, గ్రామీణ, వార్డు సచివాలయ సిబ్బందిని, సమన్వయ సహకారంతో పనిచేయాలని




సూచించారు. ఈ పథకం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను వచ్చేనెల మే 5వ తేదీ నుంచి సెప్టెంబరు 18 వ తేదీ వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, నిరంతర విద్య వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా ఆర్థిక, డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణా తరగతులు ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలు కమ్యూనిటీ కేంద్రాలలో ఆరు నెలల పాటు సాయంత్రం వేళల్లో నిర్వహించబడతాయని తెలిపారు. శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న వారికి ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా సర్టిఫికెట్స్ లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం కోసం ఈ నెల 25వ తేదీన జరగనున్న స్టేట్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు సెర్ఫ్ నుంచి ఇద్దరు రిసోర్స్ పర్సన్స్ , మెప్మా నుండి ఇద్దరు రిసోర్స్ పర్సన్ నుఎంపిక చేస్తామన్నారు. అలాగే విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు, క్లస్టర్ కోఆర్డినేటర్లకు, సెర్ఫ్ సూపర్వైజర్లకు, ఏపిఎంలకు , నప్ప నుండి ఆర్పి లకు ఈ నెల 29వ తేదీన జిల్లా స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను, మే రెండో తేదీన మండల/ మున్సిపల్ స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారని, మెంబర్ కన్వీనర్ గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, సభ్యులుగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమెన్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్,డిపిఓ, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డీపీఆర్ఓ, జిఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. అలాగే మండల స్థాయిలో కూడా ఎంపీడీవో చైర్మన్ గా, ఇతర సభ్యులు ఉంటారని పేర్కొన్నారు సమావేశంలో అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ అధికారి వెంకటేశ్వరరావు రెడ్డి, డిపిఓ వి. రవికుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. మనాగార్జున, ఐసిడిఎస్ పీడి కె. విజయ కుమారి, డిఆర్డీఏ ఏపీడి వి జిలానీ, జిల్లా పరిషత్ కార్యాలయం ఏవో ఎం.బుజ్జిబాబు, డీఈఓ కార్యాలయం నుండి ఏడి శ్రీరాం మెప్మా కార్యాలయం నుండి శైలజ , అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# టీడీపీ కూటమితోనే ఎస్సీల అభివృద్ధి...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 16:టీడీపీ కూటమితోనే రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధి జరుగుతుందని కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొల్లాబత్తుల అప్పారావు అన్నారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో ఎస్సీల అభివృద్ధి కోసం అనేక రుణాలను ఆయా కార్పొరేషన్ల ద్వారా విడుదల చేసిందన్నారు. దీనిని ఎస్సీలు వినియోగించుకోవాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీలకు కార్పొరేషన్ ఉందేకాని ఒక్క రుణం కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం అంబేద్కర్ జయంతి సందర్భంగా వేలకోట్ల రూపాయలను విడుదల చేసిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ ఎవరికి ఇబ్బంది లేకుండా కూటమి ప్రభుత్వం వ్యవహారం చేస్తుందని తద్వారా దళితులకు న్యాయం జరుగుతుందని అప్పారావు చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ



నాయకులు చవిల కొండబాబు, బుంగా నాగరాజు, కాకర శ్యామ్, తుళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# "కాఠిన్యమే కాదు, చలించే హృదయం కూడా ఉంది



- మానవత్వం చాటుకున్న మరిపెడ ఎస్సై సతీష్,
- రోడ్డు ప్రమాదంలో ఇంటికే పరిమితమైన వ్యక్తికి రూ. 5వేల ఆర్థిక చేయూత,
- కుటుంబ పెద్ద ఇంటికే పరిమితమవటంతో ఆర్థికంగా నలిగిన కుటుంబం.
- ఆపన్న హస్తాల కోసం ఎదురు చూపు..

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి,ఏప్రిల్16,,నిజం న్యూస్)రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. రోజు కూలికి వెళ్తే గాని గడవని ఇల్లు. వారిద్దరూ వారికి ఇద్దరు పిల్లలు. ఇంతలో పెద్ద విషాదం.. పనికి వెళ్తూ ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదానికి గురైమంచానికేపరిమితమయ్యారుకుటుంబం అంతా ఆధారపడిన వ్యక్తి ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఇల్లు గడవలేని దీనస్థితి వారిది.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బోట్య తండా కు చెందిన ధరంసోత్ నవీన్ వంటలు చేస్తూ కుటుంబాన్నిపోషించుకుంటున్నాడు. ఈ క్రమంలోనే పనికి వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదానికి గురై అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. కానీ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినా మతిస్థిమితం సరిగా లేక బయటికి వెళ్లి పని చేయలేని పరిస్థితి. ఇంటి వద్ద ఉండటంతో నవీన్ భార్య కూడా భర్త వద్దకు చూసుకోవాలిగా పరిస్థితి. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా నలిగిపోతుంది. ఈ క్రమంలోనే కేసు దర్యాప్తులో భాగంగా ఇంటికి వెళ్లిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ కుమార్ నవీన్ దీనస్థితిని చూసి చలించి పోయారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం అని తెలపడంతో తన వంతు సహాయంగా రూ.5000 నవీన్ కుటుంబానికి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, నవీన్ కోలుకునే వరకు చేయూత అందించాల్సిందిగా తండావాసులు కోరుతున్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**- అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వరరావు**


బాపట్ల (నిజం చెపుతాం )2025 అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని రోటరీ కల్యాణమండపం ఎదురు ఉన్న భావన టవర్స్ లో అగ్నిప్రమాదాలపై గృహిణిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..... ప్రమాదాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉంటే నివారించుకోవచ్చన్నారు. గ్యాస్ సిలెండర్ నుంచి గ్యాస్ లీకై మంటలు వ్యాపిస్తే నివారించుకునే విధానాన్ని ప్రదర్శన ద్వారా చూపించారు. అగ్నిప్రమాదాలు జరిగితే 101కు సమాచారమివ్వాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్సై షైక్ అబ్దుల్ మునాఫ్,సిబ్బంది గోవర్ధన్ రావు, నాగయ్య, శ్రీనివాస రావు, గోపి కృష్ణ పాల్గొన్నారు.



# సూర్ణపు మహేందర్ బాబు కి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వారసత్వ పురస్కారం - 2025

- మహబూబాబాద్ వాసికి దక్కిన అరుదైన గౌరవం.
- అంబేద్కర్ ఆశయాలను సజీవంగా ఉంచుతున్న వారిని గుర్తించి ప్రతి సంవత్సరం ఈ పురస్కారాన్ని అందజేస్తారు.
- 14.04.2025 సంవత్సరానికి గాను భారతీయ వైమానిక దళంలో సీనియర్ నాన్ కమిషన్ డ్ ఆఫీసర్ హోదాలో దేశానికి సేవలు అందిస్తున్న సూర్ణపు మహేంద్ర బాబుకు ఈ అవార్డు ప్రధాన చేయడం జరిగింది.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గుమ్మడూరు కాలనీకి చెందిన సూర్ణపు మహేందర్ బాబు కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లెజసి అవార్డు, (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసత్వ పురస్కారం) - 2025 దక్కింది."త్రేతాయుగ్ ఫౌండేషన్" వారు గతకొన్ని సంవత్సరాలుగా దేశంలోని దళిత కులంలో పుట్టి దేశంలోని వివిధ రంగంలో అత్యున్నత స్థాయిలో సేవలందిస్తు, అంబేద్కర్ ఆశయాలను సజీవంగా ఉంచుతున్న వారిని గుర్తించి ప్రతి సంవత్సరం ఈ పురస్కారం అందజేస్తారు. 14.04.25 గాను డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా, భారతీయ వైమానిక దళంలో సీనియర్ నాన్ కమిషనర్ ఆఫీసర్




హోదాలో దేశానికి సేవలందిస్తున్న సూర్ణపు మహేందర్ బాబు కి ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగింది.మహేందర్ బాబు గారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గుమ్మడూరులో సూర్ణపు ముత్తయ్య %ం% సుగుణ దంపతుల ఏకైక పుత్రుడు మహేందర్ బాబు విద్యాభ్యాసం తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నర్సంపేట లో పదవ తరగతి వరకు చదువుకోవడం జరిగింది. ఆ తరువాత విశాఖ పట్టణంలోని డిఫెన్స్ అకాడమీ లో శిక్షణ పొంది తన 18వ ఏట 2009వ సంవత్సరంలో భారతీయ వాయుసేనలో చేరారు. అప్పటినుండి నేటి వరకు 16 సంవత్సరాలుగా దేశానికి తన సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా మహేందర్ బాబు మాట్లాడుతూ, ఈ అవార్డ్ తీసుకోవడం ఆనందంగా ఉంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సజీవంగా ఉంచడమే అంబేద్కర్ కి నిజమైన నివాళి అని తెలియజేశారు.

# భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలి





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్ లతో కలసి భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని అన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.17వ తేదీ నుంచి ప్రతి మండలంలో భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు పెద్దఎత్తున రూపకల్పన చేయాలన్నారు.అవగాహన సదస్సులకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేలా గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని సూచించారు.ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సుల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించాలని అన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు, వారికి చట్టం యొక్క నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిష్పక్షపాతంగా భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవడంతోజరుగుతుందని, విధుల నుండి తొలగించడం కూడా ఉంటుందని, చాలా జాగ్రత్తగా చట్టం ప్రకారం సేవలు అందించాలని సూచించారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సుల వేదికల వద్ద సరైన ఏర్పాటు చేయాలని సూచించారు.అంతకు ముందు భూ భారతి చట్టం యొక్క విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూరల్ సెల్ ఎంప్లాయిమెంట్ ట్రె నింగ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశం కల్పించడం ఎంతో సంతోషకరమని వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ఈ ముందుండాలని వారు కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎండి ఖాజా పాషా, కాకులమర్రి ప్రదీప్ రావు , సాయిబాబా గుడి చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తాడూరి రఘు, వావిలాల ముత్తయ్య, ట్రైనింగ్



మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది

# గంజాయి ముఠా గుట్టు రట్టు, 11కిలోల 210 గ్రాములు పట్టివేత

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 16: జయశంకర్ జిల్లాలో నిషేధిత ఎండు గంజాయి రవాణా చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు గణపురం పోలీసులు. భూపాలపల్లి సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. డీఎస్పీ మాట్లాడుతూ%ా% మంగళవారం సాయంత్రం గంజాయి రవాణా గురించి విశ్వసనీయ సమాచారం మేరకు డీఎస్పీ ఆదేశాలతో చిట్యాల సిఐ మల్లేశ్ పర్యవేక్షణలో ఎస్ఐ అశోక్ తన సిబ్బందితో కలిసి రవినగర్ గ్రామ శివారులో గల మంగలోని కుంట మత్తడి వద్ద మాటు వేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. గుర్రంపేటకు చెందిన ఆరెల్లి అఖిల్, చెల్పూర్ కు చెందిన ఆముదాల కార్తీక్, వరంగల్ జిల్లా వరికోల్ కు చెందిన ముస్కే రోహిత్ ల వద్ద రూ. 5,60, 500 (1 కేజీ 50,000) విలువ గల 11 కిలోల 210 గ్రాముల నిషేధింపబడిన ఎండు గంజాయి ఒక సంచిలో పట్టుకొని ఉండగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేశామని తెలిపారు. వీరు



సంపాదించే డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో గత కొద్ది రోజులుగా అక్రమంగా ఒరిస్సా రాష్ట్రంలోని కొంద ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర తక్కువ ధరకు తెచ్చి భూపాలపల్లి, ఘనపురం మండల్ పరిసర ప్రాంతాల్లో అమ్ముతున్నారని తెలిపారు. గంజాయి పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వహించిన చిట్యాల సిఐ మల్లేశ్, సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు, ఘనపురం (ము) ఎస్ఐ అశోక్, సిసిఎస్ ఎస్ఐ భాస్కర్ రావు, సిబ్బంది పిసిలు జే.శ్రీనివాస్, ఏ.అశోక్, పి.క్రాంతి, పి.నేతాజీ లను భూపాలపల్లి డిఎస్పి, సంపత్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# మార్కెట్ ధరకే తడిసిన మొక్కలు కొనుగోలు చేయాలి

**జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు గునిగంటి రాజన్న**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16,( నిజం న్యూస్)మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో అకాల వర్షానికి తడిసిన మొక్కజొన్నలను మార్కెట్ ధరకే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం%ం% వ్యవసాయ మార్కెట్లో తడిసిన ధాన్యం మొక్కజొన్నలు వేరుశనగ పత్తి మిర్చిని పరిశీలించారు. రాత్రిపూట అకాల వర్షానికి రైతన్నలు ఆగమాగం అయ్యారని అన్నారు. రైతులకు మార్కెట్ అధికారులు టార్పాలిన్లు ఇచ్చినప్పటికీ సరిపోకపోవడం మూలంగా రైతులకు చెందిన మొక్కజొన్నలు తడిసిపోయాయని అన్నారు. నెల్లికుదురు మండలం వావిలాల గ్రామ నివాసి వాంకుడోత్ అమ్మికి చెందిన 120 బస్తాల మొక్కజొన్నలు పూర్తిగా తడిసిపోయాయని అన్నారు అంతేగాక మరి కొంతమంది రైతులకు చెందిన వివిధ పంట ఉత్పత్తులు జల్లుకు వర్షానికి తడిసిపోయాయని అన్నారు . మార్కెట్ అధికారులు తక్షణమే స్పందించి వ్యాపారులతో మొక్కజొన్నలను పూర్తిస్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో వేలలు పాటించాలని సకాలంలో రైతులకు టోకెన్లు ఇవ్వాలని ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడాలని కోరారు, కొంతమంది వ్యాపారాలు రైతులకు ఇచ్చే



డబ్బులలో కోతలు విధిస్తున్నారని కమిషన్ పేరుతో ఇతర అవసరాల పేరుతో డబ్బులు కోత విధించకుండా పూర్తిస్థాయిలో రైతులకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు, మార్కెట్లలో వర్షం వచ్చిందంటే నీరు గుంతలలో నిలువ ఉండి ధాన్యం తడిసి పోతుంది కాబట్టి నిల్వ లేకుండా సిమెంటుతో గుంతలను ఫ్లోరింగ్ చేయించి సమానంగా ఉండే విధంగా చేయాలని కోరారు, అనంతరం సమస్యలను మార్కెట్ చైర్మన్ సుధాకర్ కు విన్నవించారు , సుధాకర్ సానుకూలంగా స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు , ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాను

**- మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**



తొర్రూరు ఏప్రిల్ 16(నిజం చెప్పుతాం) ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలోచదువుకుంటున్న విద్యార్థిని,విద్యార్థులకు తాగునీటి సౌకర్యార్థం కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయగా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు పాల్గొని వాటర్ ప్లాంట్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు తాగడానికి మినరల్ వాటర్ ప్లాంట్ ను కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలుపుతూ త్రాగునీటిని విద్యార్థి విద్యార్థులు వృధా చేయకుండా అవసరానికి నిమిత్తం వాడుకోవాలని సూచిస్తూ విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు,ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ పాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షుడు నాగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ బి రవి రాథోడ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్.16. (నిజం న్యూస్).బుధవారం జిల్లా కలెక్టరేట్ లోనిజిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ టీ హబ్, పాలియేటివ్ కేర్, టీబీ ప్రోగ్రాం, సీనియర్ ల్యాబ్ సూపర్వైజర్స్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్, హెచ్ఐవి ఎయిడ్స్, కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చిన రక్తనమూనాలన్నింటిని త్వరితగతిన పరీక్షలు చేసి, రిజల్ట్స్ పంపించవలసిందిగా, అదేవిధంగా క్షయ వ్యాధికి సంబంధించిన సిబి నాట్ టెస్టులు, ట్రూ నాట్ టెస్టులు జరుగుతున్నవని అధికారులు అవగాహన కల్పించాలని, పాలియేటివ్ కేర్ భాగంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వచ్చిన రిఫరల్ కేసులను ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామాలలో కూడా పాలియేటివ్ కేర్ సేవలందించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ జ్యోతి రెడ్డి, మేనేజర్ అనురాధ, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదిక రిలే దీక్షలకు వ్యాపార వర్గాల మద్దతు...

**- తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్.**



తొర్రూరు ఏప్రిల్ 16(నిజం చెప్పుతాం)తొర్రూర్ ప్రాంతంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని గత మూడు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా విచ్చేసి ఈ ప్రాంత సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ అన్నారు. బుధవారం అమరవీరుల స్థూపం దగ్గర గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార పోరాట కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను తొర్రూరు వ్యాపార వర్గాలు సందర్శించి ఈ పోరాటానికి మద్దతు తెలియజేయడం జరిగింది అనంతరం తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ మాట్లాడుతూ, తొర్రూరు రెవెన్యూ డివిజన్ అయినప్పటికీ కూడా ఈ ప్రాంతంలో ఉండవలసిన ప్రభుత్వ కార్యాలయాలు కానీ సౌకర్యాలు గాని లేకపోవడం దురదృష్టకరమని వారు అన్నారు. గత ప్రభుత్వంలోనే మంజూరైన వంద పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో కాకుండా దూరంగా నిర్మించే ఆలోచనలను విరమించుకోని, ప్రజలకు అందుబాటులో ఉండే తొర్రూరు పశువుల సంతలో ఆసుపత్రి నిర్మాణం చేపడితే ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని వారు అన్నారు. తొర్రూర్ లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఏటీవో కార్యాలయం ఫైర్ స్టేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. గత రెండు సంవత్సరాలుగా అనేక రూపాల్లో చేస్తున్నటువంటి ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదికకు వారు అభినందనలు తెలిపారు. ఈ పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికైనా తొర్రూరు వ్యాపార వర్గాల మద్దతు ఎల్లవేళలా ఉంటుందని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి హీరదర్, సిహెచ్ శ్రీనివాస్, తోట శ్రీనివాస్, సత్యనారాయణ, జయప్రకాశ్, చక్రపాణి, బిజ్జాల వెంకటరమణ,అమరేందర్, వనమాల ప్రకాష్, మరియు బీఎస్పీ పార్టీ నాయకులు ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్, సురేష్ బాబు తదితరులు మద్దతు తెలియజేశారు.

# గాలి వాన బీభత్సానికి నేలకొరిగిన వరి పంట







నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 16(నిజం న్యూస్)చెన్నారావుపేట మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో రైతులు రేయనక పగలనక కంటికి పాపాలా కాపాడుకున్న పొలము ఇక కొద్దిరోజుల్లో చేతికి వస్తుందని అనుకునే లోపే అన్నదాతను అకాల వర్షం గాలివాన బీభత్సం రెండూ కలిసి ఆగం చేశాయి.అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత రాత్రి చెన్నారావుపేట మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో దాసరి రమేష్,మాదారపు స్వామి, ఇసంపల్లి వీరన్న,పసునూరి బాబు, ఇసంపల్లి యాకయ్య, జంగిలి చినరాజు.ల చేతికి అంది వచ్చిన వరి పొలాలు నేలమట్టమై రైతన్నల నోట్లో మట్టి కొట్టినంత పని చేశాయి. అని ఇక కొద్ది రోజుల్లో కోత దశలో ఉన్న పంట పొలం ఒక్కసారిగా గాలి వానకి నేలమట్టం అవడంతో రైతన్నలు బోరున విలపిస్తున్నారు ఆరుగాలను కష్టపడి అప్పులు చేసి పెట్టుబడి పెట్టినటువంటి పంట పొలాలను అకాల వర్షం ఆగం చేసి అప్పుల పాలు చేసిందని తమ గోడును విన్నవిస్తూ బోరుణ విలపిస్తున్నారు.అయితే దీని స్థితిలో ఉన్నటువంటి ఆ రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ.. ప్రభుత్వం తమని ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి తమ బాధను విన్నవించుకుంటున్నారు.

# ధరణి పోర్టల్‌కు భూమాత పోర్టల్‌కు చాలా తేడా






**- నూతన చట్టంలో మరో 14 అంశాలను చేర్చిన ప్రభుత్వం**
**- పూర్తి వివరాలను సేకరించిన అనంతరమే రిజిస్ట్రేషన్లు**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం (ములుగు) ఏప్రిల్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూమాత పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం మరో 14 అంశాలను పొందుపరిచిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను ప్రభుత్వం ఆధారంగా తీసుకొని భూమాతను ఏర్పాటు చేయడం జరిగిందని, భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ 5 లక్షల లోపు ఉన్నపక్షంలో ఆర్డీవో స్థాయి, 5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆరోజు నుండి సంవత్సరకాలం లోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించి పట్టాలు చేసుకున్న పక్షంలో కేసులను నమోదు చేయడం జరుగుతుందని, గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏ మాత్రం ఉండవని అన్నారు. ప్రస్తుతం మండల తహసీల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిస్తారని తెలిపారు. జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఆ మండలంలోని అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని, మే ఒకటి నుండి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2వ తేదీన పట్టాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా లోని మిగతా మండల కేంద్రాల్లో అవగహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక గ్రామ పరిధిలోని భూముల వివరాలు పూర్తిగా తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్, ఖజానా కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందని, జమాబంధు తరహాలో భూమాత పోర్టల్ కొనసాగుతుందని అన్నారు. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

# ఎర్రబెల్లి రాజకీయ సన్యాసం వట్టి బూటకం

**- 100 పడకల ఆసుపత్రిపై దయాకర్ రావు వ్యాఖ్యలు సిగ్గుచేటు**



తొర్రూరు ఏప్రిల్ 17(నిజం చెప్పుతాం)రాజకీయ సన్యాసం తీసుకుంటానని పదేపదే ప్రకటించడం.. మాట మార్చడం మాజీ మంత్రి దయాకర్ రావుకు అలవాటుగా మారిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్ అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తో కలిసి హామ్యా నాయక్ మాట్లాడారు.100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్ పై దయాకర్ రావు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసి మినీ ట్యాంక్ బండ్,ఆస్పత్రిని నిర్మించకుండా నిర్లక్ష్యం చేశాడని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని ఎర్రబెల్లి పగటి కలలు కంటున్నాడని,ఆయన కలలు కల్లలు గానే మిగిలిపోతాయన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క కౌన్సిలర్ స్థానం కూడా గెలవదని,చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి ఆపలేదన్నారు.తొర్రూరు ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలతో పాటు సర్పంచ్ ఎంపీటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఎర్రబెల్లిని పాలకుర్తి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని, దయాకర్ రావు ఓటమి నుంచి ఇంకా తేరుకోలేదని, అభద్రతాభావంతో అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నాడన్నారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500 లకు సబ్సిడీ గ్యాస్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, యువ వికాసం పథకం ద్వారా పేదలకు లబ్ధి అందే విధంగా కృషి చేస్తుందన్నారు.రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డి లను విమర్శించే నైతిక హక్కు ఎర్రబెల్లి దయాకర్ రావు లేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలను మానుకోకపోతే పాలకుర్తి ప్రజలు తగ్గిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్లు కాందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,దొంగరి శంకర్, రాజేష్ నాయక్, ముద్దం మహబూబ్ రెడ్డి,మిత్తింటి హరీష్, లాక్య నాయక్,సహదేవ్, చిదిరాల రవి, చిన్న కోటయ్య, ప్రవీణ్ నాయక్,హపావత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే కేంద్ర ప్రభుత్వాన్ని నిరశిస్తూ ధర్నా...

**- సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పై ఈడి పెట్టిన కేసును నిరసిస్తూ,**
**- మానుకోట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16,( నిజం న్యూస్).ఏఐసిసి అగ్ర నాయకులు పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సోనియా గాంది లపై కేంద్రంలో మోడీ ప్రభుత్వం పెట్టిన ఈ డి అక్రమ కేసును నిరసిస్తూ రేపు ఉదయం,17/04/2025 10:30 సమయంలో మహబూబావబాద్ జిల్లా కేంద్రంలో,మదర్ తెరిస్సా సెంటర్ వద్ద ధర్నా కార్యక్రమం ఉన్నది.కావున ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబిసి సెల్, మైనార్టీ సెల్, మహిళా విభాగం, ఎన్ ఎస్ యు ఐ విభాగం, యూత్ కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి, విభాగం కిసాన్ సెల్ ఇతర కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాల నాయకులు అందరూ కూడా పాల్గొని విజయవంతం చేయగలరు..

# పోషణ పక్షోత్సవాలు...



గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 16 నిజం చెబుతాం గూడూరు మండలం చక్రు తండా గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో పోసిన పక్షం కార్యక్రమాలు జరిగినవి గర్భిణీ స్త్రీలు బాలింతలు గర్భం దాల్చిన దగ్గర నుండి వెయ్యి రోజుల వరకు తీసుకునే జాగ్రత్తల ముఖ్యంగా తల్లిపాలు ప్రాముఖ్యత పోషకాలు ఉన్నట్టు వంటి మొలకెత్తిన చిరుధాన్యాల గురించి వివరించినారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాషిపాక ఇందిరమ్మ సూపర్వైజర్ శ్యామల ఏఎన్ఎం రమ ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# అంగన్వాడీ భవనాలకు భూమి పూజ..



తంగళ్లపల్లి, ఏప్రిల్16, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో నూతనంగా ఎన్, ఆర్ఈజీయస్, ఐసిడియస్, పంచాయతీ రాజ్ నిధులనుండి 2024%-%25 సం" కు ఒక్కో అంగన్ వాడి కేంద్రానికి 12 లక్షల రూ"లతో మంజూరైన రెండు నూతన అంగన్వాడీ భవనాలకు బుధవారం భూమి పూజా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ, మార్కెట్ కమిటీ సభ్యుడు ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ చైర్మెన్ కోడూరి భాస్కర్ గౌడ్, నాయకులు పబ్బడి కృష్ణారెడ్డి, మునిగేలా రాజు, ఆసరి బాలరాజు, లింగారెడ్డి, తిరుపతి గౌడ్ మనోజ్ నరసింహులు అనిల్ రెడ్డి, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల రద్దుకై పోరాటానికి సన్నద్ధం కావాలి

**- మే-20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.**
**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూరపాటి రమేష్ పిలుపు:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్16, (నిజం చెపుతాం)సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ శివాలయం టెంపుల్ హాల్ లో జిల్లాలోని సిఐటియు అనుబంధ రంగాలు, యూనియన్ల ముఖ్య నాయకులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను దూకుడుగా అవలంబిస్తుందన్నారు.బడా పెట్టుబడి దారులకు, కార్పొరేట్లకు కొమ్ముకాసే విధంగా కార్మికులను కట్టు బానిసలు చేసే విధంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక చట్టాలు, హక్కులను కాలరాస్తున్నదని మండి పడ్డారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల రద్దుకై దేశంలోని అన్ని జాతీయ, ప్రాంతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టడం జరుగుతుందని కార్మిక చట్టాలు, హక్కులను రక్షించుకోవడం కోసం జరుగుతున్న సమ్మెలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రంగాలా, యూనియన్ల కార్మికులందరూ తప్పకుండా పాల్గొని పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కోటంరాజు, జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, కార్యదర్శి కోడం






రమణ, ఉపాధ్యక్షులు మూషం రమేష్ , గుర్రం అశోక్, అన్నల్దాస్ గణేష్ , గురజాల శ్రీధర్, సూరం పద్మ, మిట్టపల్లి రాజమల్లు, గీస బిక్షపతి, మల్యాల నర్సయ్య, సిరిమల్ల సత్యం, జిందం కమలాకర్, రమేష్ చంద్ర, భారతి, లక్ష్మి, శ్రీనివాస్, రవి, సురేష్, శేఖర్, రాజు, రమేష్, శ్రీధర్, నర్సయ్య, రాజెలయ్య, కుమార్, దేవరాజు, బాబా కిషన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తంగల్లపల్లి, ఏప్రిల్ 16, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-1987 ఎస్.ఎస్.సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లహరి పంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు 38 వసంతాల తర్వాత కలిసిన వారు వారి తీపి జ్ఞాపకాలను అనుభవాలను ఆప్యాయత పంచుకోవడం జరిగింది. ఈసందర్భంగా వారికి విద్యా, బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మనించారు. కోలాహలంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 48 మంది పూర్వవిద్యార్థులు, 5గురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# మీడియా అకాడమీ చైర్మన్, ఐజెయు రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన పాత్రికేయులు...

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్16, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలో నూతన ప్రెస్‌క్లబ్ భవనం ప్రారంభోత్స వానికి విచ్చేసినా మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి, ఐజెయు రాష్ట్ర అధ్యక్షుడు వీరహత్ అలీని మర్యాద పూర్వకంగా కలసిన తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమములో భాగంగా ప్రణయ్, శ్రీనివాస్, రమేష్, రాంలింగారెడ్డి, యేసురాజు, పర్శరాములు, ప్రణయ్, అంజి, శ్రీనివాస్ రాజేష్, క్రాంతి లు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి...





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు, రమేష్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, బాల్ చంద్రయ్య, సాక వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్,సత్య రెడ్డి, అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి, గట్టు యాదవ్, బాలు, మహిళా సమాఖ్య అధికారులు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన రేవల్లి నూతన ఎస్సై వి.రజిత

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)బుధవారం రోజు రేవల్లి నూతన ఎస్సై, వి.రజిత జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారువి. రజిత జోగులాంబ గద్వాల్ జిల్లా డిసిఆర్బి ఎస్సైగా విధులు నిర్వహిస్తూ రేవల్లి కి బదిలీపై వచ్చారు.రేవల్లిలో ఎస్సైగా పనిచేసిన రాము వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు.శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు




సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆమె ప్రజలను కోరారు.

# భూ భారతి - 2025 చట్టంపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి..





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు - 2025 చట్టంపై తహసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, ఆర్ ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బందితో పాటు ఇతర అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అందరికీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి హాజరయ్యారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి స్థానంలో భూభారతి భూమి హక్కుల రికార్డు - 2025 చట్టాన్ని కొత్తగా తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టంపై రెవెన్యూ అధికారులు ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. చట్టంలోని అన్ని నియమాలను చదివి తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే అవగాహన కార్యక్రమంలోనే అడిగి నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా తహసిల్దార్లు చట్టం లోని ప్రతి ఒక్క అంశం పైన అవగాహన సాధించాలన్నారు. ప్రభుత్వం ఈ నూతన చట్టం ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించనుందని తెలిపారు. తహసిల్దారు చేసిన మ్యూటేషన్లు, జారీ చేసిన పాస్ పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓకు లేదా కలెక్టర్కు అప్పీలు చేసుకునేలా రెండు అంచల అప్పీలు వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా వారసత్వంగా సంక్రమించే భూముల మ్యూటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.భూ భారతి చట్టం-2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క భూకమతానికి యూనిక్ ఐడి భూదార్ ఇవ్వడం గురించి కూడా తెలియజేశారు.ప్రభుత్వ భూముల గురించి మాట్లాడుతూ ప్రతి మండలంలో గవర్నమెంట్ ల్యాండ్ బ్యాంక్ నిర్వహించాలని, ఏ సర్వే నెంబర్లో ఎంత ల్యాండ్ ఉంది అది ఏ పరిస్థితిలో ఉందనే వివరాలను క్రమ పద్ధతిలో ఉంచుకోవాలని సూచించారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు

**- ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తప్పవని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.బుధవారం పెద్దమందడి, మండలం.మణిగిల్ల,జగత్పల్లి,అల్వాల,దొడగుంటపల్లి,చిన్నమందడి, వీరాయపల్లి, జంగమయ్యపల్లి గ్రామాలలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.తేమశాతం వచ్చిన అందరి రైతులతో సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని గన్ని బ్యాగుల ఇబ్బందులు లేకుండా, కొలతలల్లో తేడా లేకుండా, ధాన్యం విక్రయించగా వచ్చిన మొత్తాలను సకాలంలో అన్నదాతల ఖాతాల్లో వేసేందుకు కావలసిన పత్రాల సేకరణలో నిర్లక్ష్యం వహించరాదని, ధాన్య సేకరణ విషయంలో అధికారులు ప్రత్యేక చర్యలు



తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 16 (నిజం చెపుతాం) బుధవారం ఉదయం నుండి స్థానిక శాసన సభ్యులు పెద్దమందడి,వనపర్తి మండలంలో 18 వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా జిల్లా కలెక్టర్ వనపర్తి మండలంలోని అంకుర్, వెంకటాపూర్, చిమన్ గుంట పల్లి, చిట్యాల కొనుగోలు కేంద్రాలను శాసన సభ్యులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇస్తుందని, అందువల్ల వచ్చిన ధాన్యం దొడ్డు రకమా లేక సన్న రకమా అనేది ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. క్యాలీపర్ మిషన్ ద్వారా ధాన్యం రకాన్ని గుర్తించే విధంగా శిక్షణ ఇవ్వాలని ఏ.పి.యం ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు కనీస సదుపాయాలు కల్పించాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున తాగునీరు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందించాలని సూచించారు. శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి వివరిస్తూ కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరి ధాన్యం తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే కొనుగోలు చేయాలని లేకుంటే రైతుకు బాగా నష్టపోతారని సూచించారు. రైతులు సైతం తేమ శాతం, తూకం విషయంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రారంభించాలని నిర్వాహకులను ఆదేశించారు.మార్కెట్ యార్డు చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణా రెడ్డి , తహసిల్దార్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపిపి లు కిచ్చా రెడ్డి, శంకర్ నాయక్, స్థానిక రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఆర్థిక సాయం అందజేత - మొక్తాల శేఖర్...

వెల్దండ (నిజం చెపుతాం) ఏప్రిల్ 16:ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఒగ్గు కిరణ్ సన్నాఫ్ పోశయ్యను కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తల శేఖర్ పరామర్శించి, 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అదేవిధంగా అన్నివేళలా కుటుంబానికి అండగా ఉంటానని చెప్పడం జరిగింది. వారితోపాటు కుప్పగండ్ల మాజీ వార్డ్ మెంబర్ గోరేటి పారేశా, గోరేటి కుమార్, అంబేద్కర్ వైస్ ప్రెసిడెంట్ గోరేటి శ్రావణ్ కుమార్, గోరేటి దశరథం, ఊర జంగయ్య, కిన్నెర శివకుమార్, బూత్కూర్ కిరణ్ కుమార్, గోరేటి బుజ్జయ్య చలిచీమల జంగయ్య, గోరేటి సైదులు, గోరేటి బాలస్వామి,



గోరటి లక్ష్మయ్య, గోరేటి రాజు, గోరటి రాములు మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నూతన విగ్రహ ప్రతిష్టకు హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి...




**- గుడి కమిటీ ఆహ్వానం మేరకు**
**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణం పాత బజార్ 4వ వార్డ్ లో శ్రీ శ్రీ శ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమరేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.శ్రీ శ్రీ శ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమరేశ్వర స్వామి అమ్మవారికి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రత్యేక పూజలు చేసి వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకోవడం జరిగింది.అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు అడిగిన వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి 3,50,000/-వేల రూపాయలు విరాళం అందజేసినందుకు గుడి కమిటీ సభ్యులు కాలనీవాసులు ప్రజలు ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి ప్రత్యేకంగా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.తిరుమల మహేష్ విగ్రహ ప్రతిష్టకు లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య తిరుమల మహేష్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ స్థానిక నాయకులు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ మాజీ కౌన్సిలర్స్ బి కృష్ణ నందిమల్ల శ్యామ్ పాషా నాయక్ పరుశురాం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలినివాసులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# చౌక ధర దుకాణాల్లో అకౌంట్ బుక్ పకడ్బందీగా నిర్వహించాలి..




**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)బుధవారం మధ్యాహ్నం చిట్యాల గ్రామంలోని చౌక ధర దుకాణానికి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణంలో ఉన్న బియ్యం నాణ్యతను పరిశీలించడంతో పాటు లబ్ధిదారులకు బియ్యం నాణ్యత పై అడిగి అభిప్రాయం తెలుసుకున్నారు. ఇప్పుడు ఇస్తున్న సన్న రకం బియ్యం నాణ్యత చాలా బాగుందని తినటానికి చాలా రుచికరంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.చౌక ధర దుకాణం పరిధిలో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి, మౌలిక వసతుల పై వివరాలు తెలుసుకున్నారు. అకౌంట్ బుక్ సరిగ్గా నిర్వహించాలని , లబ్ధిదారులకు బియ్యం ఇచ్చినట్టు రశీదులు సైతం ఇవ్వాలని డీలర్ ను ఆదేశించారు.తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఆర్.ఐ. మధు సాగర్ కలెక్టర్ వెంట ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య కుమారుడి వివాహానికి సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు, రమేష్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, బాల్ చంద్రయ్య, సాక వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్,సత్య రెడ్డి,అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి,గట్టు యాదవ్, బాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లిఫ్ట్ ఇరిగేషన లో పాత సిబ్బందినే కొనసాగించాలి ములకలపల్లి రాములు..

గరిడేపల్లి ఏప్రిల్ 16 (నిజం చెబుతాం) నాగార్జునసాగర్ ఎడమకాలపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ లో గత 30 40 సంవత్సరాల నుంచి పని చేస్తున్న సిబ్బందిని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. బుధవారం వెలిదండ గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి కష్టపడి పనిచేసిన సిబ్బందిని పక్కకు పడేసి ఏజెన్సీ పేరుతో కొత్త సిబ్బంది నియమించడం అన్యాయమని ఆయన విమర్శించారు. గత 40 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ లిఫ్ట్ ఇరిగేషన్లలో అనేక అనుభవాలు ఘటించిన పాత సిబ్బంది రైతులకు అండగా ఉంటూ కష్టపడి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వాహంలో బాధ్యత వహించిన వారిని కాదని కొత్తవారిని నియమించడం ప్రభుత్వానికి తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ పరిశీలన చేసి కొత్తగా ఎంపిక చేసిన ఏజెన్సీని రద్దుచేసి పాతవారిని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమట్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం గరిడేపల్లి మండల కార్యదర్శి యానాల సోమయ్య, రైతు సంఘం నాయకులు అంబటి బిక్షమయ్య, అంబటి వెంకటయ్య, కొక్కిరేణి మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు, నారాయణ, వెంకటయ్య, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తి గీతాల గాయకుడు నూకపంగు గోపాలకృష్ణకు నంది అవార్డు

కోదాడ, ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన భక్తి గీతాలు గాయకుడు నూకపంగు గోపాలకృష్ణ కు నంది అవార్డు ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి బుధవారం ప్రకటించారు.జయ ఇంటర్నేషనల్ హోటల్ ఆబిట్స్ హైదరాబాద్ లో అవార్డుల ప్రధానోత్సవం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సాంఖ్యక శాస్త్రాన్ని పెగ్నలు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నారు. పేద కుటుంబంలో పుట్టిన




గోపాలకృష్ణ కళ ను నమ్ముకుని స్వశక్తితో వందలాది భక్తి, సామాజిక, గీతాలు పాడుతూ గాయకుడిగా ఎదిగారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం వెనుక యెన్నో ఏండ్ల శ్రమ ఉందన్నారు.నంది అవార్డుకు నేను ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు బంధువులు హర్షణ వ్యక్తం చేస్తూ గోపాలకృష్ణ ను అభినందించారు. మున్ముందు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, కోదాడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే సామేలు నివాసములో మల్లేష్ జన్మదిన వేడుకలు



తుంగతుర్తి, ఏప్రిల్ 16 నిజం చెపుతాం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సౌమ్యుడు మండల పరిధిలోని సంగేమ్ గ్రామానికి చెందిన కలకోట్ల మల్లేష్ జన్మదిన వేడుకలు బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లేష్ తో కేక్ కట్ చేయించి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మెల్యే కుమారులు మందుల భాను కిరణ్, సూర్య కిరణ్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, మంగళపల్లి నాగరాజు, మల్లెపాక చంటి తదితరులు ఉన్నారు.

# వడదెబ్బతో కోల్లపూడి సునంద కృష్ణ కుమారి మృతి




హుజూర్ నగర్ ఏప్రిల్ 16 నిజం చెపుతాం న్యూస్ వడదెబ్బతో తిలక్నగర్ కు చెందిన కోలపూడి సునంద కరుణకుమారి మృతి నివాళులు అర్పించిన పట్టణ కాంగ్రెస్ హుజూర్నగర్ పట్టణం తిలక్నగర్ 15వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోలపుడి పెద్ద డేవిడ్ సతీమణి సునంద కరుణ కుమారి వడదెబ్బతో అకస్మాత్మ మృతి చెందటం పట్ల విషాదఛాయలు నిండుకున్నాయి వారి పార్థివదేహానికి హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఎర్రగాని నాగన్న గౌడ్ చిట్యాల అమర్నాథ్ రెడ్డి కోలపూడి యోహాన్ నివాళులర్పించి మూడు రంగుల కాంగ్రెస్ జెండా కప్పి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో. కోలపూడి దయాకర్. దగ్గుపాటి బాబురావు. కోలపూడి కళ్యాణ్. కోల్లపూడి ఏసురత్నం. ఇట్టిమల్ల బెంజిమన్. కంకణాల పుల్లయ్య. గంజి శివ. చింతమల్ల ప్రసాద్. పెద్దలు మహిళలు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వీల్ చైర్ బహుకరణ

హుజూర్ నగర్ ఏప్రిల్ 16 నిజం చెపుతాం న్యూస్ వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు వీల్ చైర్ బహుకరించడం జరిగింది. దాత వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీరాణి వెంకటేశ్వర్లు బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన వారు డాక్టర్ ప్రవీణ్ కుమార్ డాక్టర్ రవి హాస్పటల్ బృందం జేసీ రామనరేష్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు (కొండలు) కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ పోలిశెట్టి ఝాన్సీ రాణి పోలిశెట్టి వెంకటేశ్వర్లు బూరుగు శ్రీనివాసరావు ఉప్పలంచు సతీష్ గుడిపాటి ప్రవీణ స్వామి గోపి మాసెట్టి చిరంజీవి చల్లా నిత్యశ్రీ భూపతి శృతి వరలక్ష్మిచేపూరు పావని చిలంచర్ల గీత తదితరులు పాల్గొన్నారు



# డి కొండ సోమక్కకు పూర్వపు విద్యార్థులు 26,000 అందజేత

తుంగతుర్తి ఏప్రిల్ 16 నిజం చెపుతాంతుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన దికొండ సోమక్క ఆర్థిక సహాయం అందచేసిన 2007 -2008 10 వ తరగతి విద్యార్థులు కలిసి మా మిత్రుడు దికొండ కృష్ణ వల్ల అమ్మ ఇటివల్ల అనారోగ్యం తో మరణించడంవల్ల మావంతుగా అందరం కలిసి 26000 రూపాయలు అందించడం జరిగింది. గ్రామంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు



# చింతకుంట్ల లక్ష్మీనారాయణ ని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

హుజూర్ నగర్ ఏప్రిల్ 16 నిజం చెపుతాం న్యూస్తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డికి, కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి కి అత్యంత ప్రీతిపాత్రులైన చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో సన్మానించడం జరిగింది వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరడం జరిగింది కార్యక్రమం లో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడుపు మహేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి ఉపధ్యక్షులు, యడవల్లి వీరబాబు, కొలపూడి యోవానుఎన్ ఎస్ యు ఐజిల్లా నాయకులు కుక్కలు



వెంకన్న, పట్టణ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు సలిగంటి గణేష్ ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు

# మే 20 సమ్మెకు సిద్ధం కండి: శీతల రోశపతి.

హుజూర్ నగర్ ఏప్రిల్ 16 నిజం చెపుతాం న్యూస్ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు అతి తక్కువ వేతనంతో వెట్టి చాకిరి చేపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం వేతనం రూ,,26,000 ఇవ్వాలని తదితర డిమాండ్లతో మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కార్మికులను కోరారు. హుజూర్ నగర్ మండలం బూరుగడ్డలో జరిగిన గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో రోషపతి పాల్గొని మాట్లాడుతూ ఇచ్చే తక్కువ వేతనంలో అధికారులు కోతలు పెట్టడం సరైనది కాదని వారికి పూర్తి వేతనం చెల్లించాలని చెల్లించని యెడల ఎంపిడిఓ ఆఫీస్ ముందు ధర్నా కి కార్మికులు సిద్ధమవుతారని హెచ్చరించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్రంలోని సంఘటిత అసంఘటిత రంగం లోని కార్మికులకు కనీస వేతన చట్టం తీసుకురావాలని ఉద్యోగ కార్మిక భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన ఐక్య పిలుపులో భాగంగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపుని విజయవంతం చేయాలని అన్ని వర్గాల కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్ గ్రామపంచాయతీ కార్మికులు కస్తాల నాగరాజు వెంకటేశ్వర్లు సరిత రామారావు మేరీ వినోద్ కాటయ్య తదితరులు పాల్గొన్నారు



# అపోహలు వీడండి - కొనో కార్పస్ మొక్కలను సంరక్షించండి

**నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమనాయక్ రాథోడ్..**



మాడ్గుల ఏప్రిల్ 16(నిజం చెపుతాం):మానవాళి మనుగడకు ఆధారమైన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మాడ్గుల మండలంలోని నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమ నాయక్ రాథోడ్ అన్నారు.గత ప్రభుత్వ హయాంలో తెలంగాణకు హరితహారం, పల్లె ప్రగతి లాంటి అద్భుతమైన కార్యక్రమాలలో భాగంగా నాటిన కోనో కార్పస్ మొక్కలపై లేనిపోని అపోహలు సృష్టించి వాటిని తొలగించడం దారుణమని అన్నారు.ఏ విధమైన శాస్త్రీయ ఆధారాలు లేకుండా ఏపుగా పెరిగిన కోనో కార్పస్ మొక్కలను నరికి వేయడం చాలా బాధాకరమైన విషయమని వాపోయారు.కోనో కార్పస్ మొక్కలపై కొన్ని సంవత్సరాలుగా వృక్ష శాస్త్రవేత్తలు ఏ ఆర్ రెడ్డి, మోహన్ రావు, బి.యన్.రెడ్డి, లక్ష్మణ రెడ్డి పరిశోధనలు చేసి ఈ మొక్కల వలన మానవ మనుగడకు ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసినట్లు తెలిపారు. కోనో కార్పస్ మొక్కలు మిగతా మొక్కల కంటే ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్ ను తీసుకొని మానవ మనుగడకు ఆధారమైన ఆక్సిజన్ ను ఎక్కువ మోతాదులో అందిస్తుందని వివరించారు. భూగర్భ జలాలను అధికంగా తీసుకుంటుందని, అదేవిధంగా ఆక్సిజన్ ను తీసుకొని కార్బన్ డయాక్సైడ్ ను విడుదల చేస్తుందనే కృత్రిమ అపోహలను ఎవరు నమ్మొద్దని సూచించారు. తెలుగు రాష్ట్రాలలో ఈ అపోహలను నమ్మి ఇప్పటికే చాలా మొక్కలు నరికారని ఇకపై ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని కోరారు. మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనం భవిష్యత్తు తరాలకు మనమందించే వరమని సూచించారు.

# మా భూమి మాకు పట్టా చేయండి...

మాడ్గుల ఏప్రిల్ 16(నిజం చెపుతాం):మా3.00 ఎకరాల వ్యవసాయ భూమిని ఆనుముల నర్సిరెడ్డి, మనోహర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డిలు మోసపూరితంగా లబ్ధి పొందాలని,కొత్తపల్లి గ్రామానికి చెందిన కాసాని కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మమ్మ,ధోనం ప్రభాకర్ రెడ్డిలు ఆరోపించారు. బుధవారం వారు తాసిల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరి కొత్తపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 219,220లో ఉన్న వ్యవసాయ పొలం కొన్ని సంవత్సరాల నుంచి ఖారీజ్ ఖాతాగా ఉండగా సంబంధిత అధికారులు ప్రొహిబిటెడ్ లో పెట్టారు.అప్పట్లో మా పూర్వీకులు బాకీ ఉన్న ఆబ్కారి శాఖ వారికి చెల్లించాల్సిన డబ్బులను మా పూర్వీకులు చెల్లించి సదరు వ్యక్తుల నుంచి కొనుగోలు చేసిన నేటికీ ఆ భూమిని పోబిటెడ్ లో పెట్టడం సభబా అని వారు ప్రశ్నించారు.ఈ భూమిపై కోర్టు కేసు ఉండగా వివాదం నడుస్తున్న తరుణంలోనే ఆమనగల్ కోర్టులో అనుముల నర్సిరెడ్డి తదితరులు మా భూమి మాకు ఇప్పించాలని మాపై కేసు వేయగా కోర్టు కొట్టి వేయడం గమనార్హం అని వారన్నారు. ప్రాథమికంగా అన్ని హక్కులు మాకు ఉన్నందున మా ప్రత్యర్థుల పిటిషన్ ను కోర్టు



కొట్టి వేసినందున ప్రొహిబిటెడ్ లో ఉన్న భూమిని తొలగించి మాకు చట్ట పరంగా రావలసిన భూమికి డిజిటల్ సైన్ చేసి మాకు పట్టా పాస్ బుక్కులు ఇప్పించాలని సంబంధిత అధికారులను వేడుకున్నారు.

# బార్ అసోసియేషన్ ఆఫ్ షాద్ నగర్ అదనపు జిల్లా కోర్టు నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

షాద్ నగర్ ఏప్రిల్ 16 (నిజం చెపుతాం )బీ బార్ అసోసియేషన్ ఎన్నికలలో గెలిచినటువంటి అభ్యర్థులు బుధవారం షాద్ నగర్ బార్ అసోసియేషన్ హాలులో ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమము రాజాశేఖర్ రాజు ఆధ్వర్యంలో అభ్యర్థుల చేత ప్రమాణం చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గా వేణుగోపాల్ నర్వ, వైస్ ప్రెసిడెంట్ చిపిరి చంద్ర శేఖర్ యాదవ్, జనరల్ సెక్రటరీ గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అంతరం నర్సింలు, లైబ్రేరియన్ సెక్రటరీ బొమ్మగాల రమేష్, కోశాధికారి ఎల్. లింగం గౌడ్, మహిళా సెక్రటరీ జయమ్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రహీమ్ ఉద్దీన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పబ్బే శ్రీశైలం, రెవెల్లి విజయ్ కుమార్ గౌడ్, విజయ్ భాస్కర్, బేరీ శ్రీనివాస్, పత్లవత్ రూప సింగ్ షాద్ నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. మాజీ బాడీ నూతన కమిటీకి బాధ్యతలను అప్పగించారు. నూతన ప్రెసిడెంట్ వేణుగోపాల్ నర్వ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ కు సీనియర్ న్యాయవాదుల సహాయ సహకారాలు ఉండాలని అలాగే ఇప్పటి వరకు ఉన్న కమిటీ ప్రెసిడెంట్ రాజాశేఖర్ రాజు మరియు కమిటీ బాగా పనిచేసిందని .అలాగే మేముకూడ ఇంకా చాలా పని చేస్తాము మాటల్లో కాకుండా చేతల్లో చేస్తాము అని మాట ఇస్తున్నాను దీని ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు మరియు మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ మా నూతన కమిటీ పై ఉంచాలని కోరుతున్నాను సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని మాటిస్తున్నాను అని తెలియజేస్తున్నాము. జనరల్ సెక్రటరీ



గుండుబావి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బార్ అసోయేషన్లో అడ్వకేట్లకు ఎలాంటి సమస్యలు, పిర్యాదులు ఉన్న కమిటీ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి నాశక్తి మేరకు తీర్చడానికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తాను. ఎలక్షన్ కమిషన్ ఆఫీసర్ ఎండి ఖలీల్ మరియు చిరా మధుసూదన్ రావు ఎలక్షన్ ఎలాంటి అవతారాలు లేకుండా సజావుగా నిర్వంచారు. అలాగే సబ్స్క్రిప్షన్ ఫీస్, నామినేషన్ ఫీస్, మెంబర్షిప్ ఫీస్ అంత మొత్తం డబ్బులు నూతన కమిటీ కి అందజేయడం జరిగింది. వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ప్రమాణ స్వీకార అనంతరం గవర్నింగ్ బాడీ సభ్యులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ, న్యాయ దేవత విగ్రహాలకు పూలమాలలు వేసి సత్కరించడం జరిగినది..

# రైతుల నిరసనపై స్పందించిన తాహాసిల్దార్

మాడ్గుల ఏప్రిల్ 16 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు అనుముల నర్సిరెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ల కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట గ్రామంలోని 219 సర్వే నెంబర్ లోని 7:09గుంటల భూమిని గ్రామానికి చెందిన కాసాని కృష్ణారెడ్డి,కాసాని శ్రీనివాస్ రెడ్డి, కాసాని లక్ష్మమ్మ,ధోనం ప్రభాకర్ రెడ్డి లు అక్రమంగా తమ భూమిని పట్టా చేసుకున్నారని అసత్య ఆరోపణలు చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయడం పట్ల తాసిల్దార్ వినయ్ సాగర్ స్పందించి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వివాదారహిత భూములపై ఎలాంటి పట్టా మార్పిడి జరగలేదని పేర్కొంటూ తనకు వచ్చిన అప్లికేషన్లను రిజెక్ట్ చేసినట్లు ఆయన వివరించారు.అసత్య ఆరోపణలు



నమ్మవద్దని,తప్పుడు ప్రచారం చేయొద్దని ఆయన పేర్కొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధి నా బాధ్యత...

**- ఝురికాన్ మోక్ష పెందుర్ పెర్సపెన్ దా ఆలయ ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

తలమడుగు ఏప్రిల్ 16(నిజం చెపుతాం ): తలమడుగు మండలంలోని మారుమూల ప్రాంతమైన టోక్కి గూడ గ్రామంలో నిర్మించిన ఝురికాన్ మోక్ష పెందూర్, పెర్సపెన్ దా ఆలయ ప్రారంభోత్సవము వైభవం జరిగింది ఈ కార్యక్రమనీకి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి గ్రామస్తులతో కలిసి ఆలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తమ మారుమూల గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎన్ని సంవత్సరాలనుండి ఎవరు కూడా మా గురించి ఆలోచించలేదని కానీ పరిస్థితి మా సమస్య ను గమనించి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గ్రామస్తుల కోరికను మన్నించి అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఎంతటి



మారుమూల గిరిజన ప్రాంతాలైన అభివృద్ధి చేసే బాధ్యత తనదని ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు. ఏ సమయంలో సంప్రదించిన 24 గంటలు అందుబాటులోనే ఉ ంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో నాయకులు వెంకటేష్ కిరణ్ కుమార్ పల్లవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వాన్ని అధికారులు అప్రతిష్ట పాలు చేయెుద్దు

**- మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్..**

మాడ్గుల16(నిజం చెపు తాం)ప్రజలకు మంచి పాలన అందించాలని నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి ఉద్యోగ బాధ్యతలు అప్పగిస్తే ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ కాలయాపన చేస్తున్నారని మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ వాపోయారు.రైతులు తమ స్వంత పొలాలను కొడుకులకు గిఫ్ట్ డీడ్ కింద స్లాట్ బుక్ చేస్తే,ఒకే సర్వే నంబర్ లో ఒక కొడుకుకు రిజిస్ట్రేషన్ చేసి రెండో కొడుకుకు అక్రమ నిభంధనలు అడ్డొస్తున్నాయని రెవెన్యూ అధికారులు కొరివి పెట్టి ఆపడంలో అంతర్యం ఏమిటని ఆయన ఆరోపించారు. కేఎల్ఐ కాల్వలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కోసం 10 సంవత్సరాలుగా నిరీక్షించి, ఎమ్మెల్యే కసిరెడ్డికి విన్నవించి,పై అధికారులను ఆశ్రయిస్తే,స్వయంగా ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి సరైన పత్రాలను పంపాలని ఫోన్ ద్వారా ఆదేశించినా మాడ్గుల తాసిల్దార్ బేఖాతరు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.పర్మిషన్ రైతులకు భూమి రికార్డుల్లో తక్కువ ఉండి, సరిచేసుకోవడానికి ఆడింగ్ ఆప్షన్ లో వేల డబ్బులు పెట్టి మీసేవలో నమోదు



చేసుకుంటే,రైతులకు సమాచారం ఇవ్వకుండ అట్టి నమోదును ఇష్టమొచ్చినట్లు తాసిల్దార్ రద్దు చేసి,తమ తప్పును ప్రభుత్వ తప్పిదంగా, ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేస్తూ,పొంతన లేని సమాధానాలు చెప్పడం అన్యాయమన్నారు.ఈ నష్టాన్నికి అధికారులే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారులు ప్రజా సమస్యలకు జవాబుదారీతనంగా ఉండాలి కాని,సమస్యాత్మకంగా ఉ ండొద్దని అన్నారు.ఇట్టి నిర్లక్ష్యాన్ని పై అధికారులకు ఆదారాలతో సహా ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

# ముగిసిన పెద్దపల్లి రేవు వేలంపాట లాభాల్లో పంచాయతీ

చర్ల ఏప్రిల్ 16 (నిజం చెపుతాం) మండల పరిధిలోని పెద్దపల్లి రేవు వేలంపాట రెండుసార్లు వాయిదా పడి ఎట్టకేలకు బుధవారం ఖరారైంది వేలంపాట పంచాయతీ స్పెషల్ అధికారి తహసిల్దార్ ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు వేలంపాట ఐదుగురు మధ్య ఓరావారిగా పోటి సాగింది చివరికి అదే



గ్రామానికి చెందిన ఇర్ప సురేష్ 14. 60 లక్షల 60 లక్షలకు రేవు వేలం పాటను దక్కించుకున్నారు..

**లాభాల్లో పెద్దపెల్లి పంచాయితీ..**

గత సంవత్సరం పెద్దిపల్లి వేలం పాట 6.80 లక్షలకు ఖరారు కాగా ఈ సంవత్సరం ఐదు గురు పాటదారులు వేలంపాటలో పాల్గొనగా ఇర్పా సురేష్ శకినం సతీష్ ల మధ్య వేలంపాట



పోటీగా సాగింది చివరిగా సకినం సతీష్ పై ఇర్ప సురేష్ వేలం పాటను దక్కించుకున్నారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పంచాయతీకి 7.80 లక్షల పంచాయతీకి ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వలి హాజరత్. పంచాయతీ కార్యదర్శి నారా సామ్రాజ్యం. గ్రామ పెద్దలు. పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి ని మర్యాదపూర్వకంగా ఐవైసి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

భద్రాద్రికొత్తగూడెం ( నిజం చెపుతాం ) :తెలంగాణ సెక్రటేరియట్ లోని సీఎం పేషి లో ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.



# సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను పరిశీలిన

**- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్**

బోనకల్, ఏప్రిల్ 16. నిజం చెపుతాం:జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ బుధవారం వైరా బోనకల్ మండలాల్లో జరుగుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెబ్బవరం, వైరా మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రావినూతల, కేజీబీవీ బోనకల్ , టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ , బోనకల్ మండలాలను మండల విద్యాధికారి పుల్లయ్య తో కలిసి సందర్శించి మూల్యాంకనమును వెంటనే పూర్తిచేసి మార్కులను వెబ్సైట్ నందు 20 ఏప్రిల్ వరకు అప్లోడ్ చేయవలసిందిగా ఆదేశించినారు. ఏప్రిల్ 22వ తారీకున జరగనున్న పేరెంట్స్ మీటింగ్ నందు ఆన్లైన్లో విద్యార్థి వారీగా ప్రగతి పత్రమును డౌన్లోడ్ చేసుకొని తల్లిదండ్రులకు అందజేసి విద్యార్థుల ప్రగతిపై ఆ సమావేశమందు చర్చించవలసి ఉన్నదని



తెలియజేసినారు. అనంతరంసాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల బోనకల్ నందు కిచెన్ స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు సిద్ధం చేయబడిన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించినారు. విద్యార్థులకు మంచి భోజన సౌకర్యాలను అందించాలని సూచించారు,

# నిరుపేదకి పుస్తే,మెట్టలు అందజేత...

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ( నిజం చెపుతాం)దన్వాడ గ్రామనికి చెందిన నిరుపేద ముదిరాజ్ బిడ్డ పెళ్లి కి అర్చన జ్యువెలర్స్ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు మంగళవారం పుస్తే , మెట్టలు నిరుపేద కుటుంబానికి ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో మన స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి, నారాయణ పేట జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎం.కాంత్ కూమార్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్స్ ఎ.వినోద్ కుమార్,బి.మారుతి తదితరులు పాల్గొన్నారు.



# సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను పరిశీలిన



– జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్

బోనకల్, ఏప్రిల్ 16. నిజం చెపుతాం:జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ బుధవారం వైరా బోనకల్ మండలాల్లో జరుగుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెబ్బవరం, వైరా మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రావినూతల, కేజీబీవీ బోనకల్ , టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ , బోనకల్ మండలాలను మండల విద్యాధికారి పుల్లయ్య తో కలిసి సందర్శించి మూల్యాంకనమును వెంటనే పూర్తిచేసి మార్కులను వెబ్సైట్ నందు 20 ఏప్రిల్ వరకు అప్లోడ్ చేయవలసిందిగా ఆదేశించినారు. ఏప్రిల్ 22వ తారీకున జరగనున్న పేరెంట్స్ మీటింగ్ నందు ఆన్లైన్లో విద్యార్థి వారీగా ప్రగతి పత్రమును డౌన్లోడ్ చేసుకొని తల్లిదండ్రులకు అందజేసి విద్యార్థుల ప్రగతిపై ఆ సమావేశమందు చర్చించవలసి ఉన్నదని తెలియజేసినారు. అనంతరసాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల బోనకల్ నందు కిచెన్ స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు సిద్ధం చేయబడిన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించినారు. విద్యార్థులకు మంచి భోజన సౌకర్యాలను అందించాలని సూచించారు,పరీక్షలను పరిశీలిన



# ఘణంగా అమ్మవారి ఆలయ ప్రతిష్టా మహోత్సవం







– పోటెత్తిన భక్తజనం

చర్ల ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్టా మహోత్సవం బుధవారం అశేష భక్తజనం నడుమ అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మశ్రీ విలపర్తి వీరభద్ర శర్మ, ఉపబ్రహ్మ కామేశ్వర శర్మ ల నేతృత్వంలోని 11 మంది వేదపండితుల బృందం మంత్రోచ్ఛారణల నడుమ ఈ తంతు ఘణంగా సాగింది. సరిగ్గా ఉదయం 11 గంటల 12 నిముషాలకు వేలాది మంది భక్త జనం జై భవాని..జైజై దుర్గా భవాని అంటూ అమ్మవారి జయజయ ధ్వానాల నడుమ, మరోవైపు టపాసుల మోత నడుమ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సాగింది. గత నాలుగు రోజులు గా అత్యంత వైభవంగా సాగిన పూజా కార్యక్రమాల అనంతరం ప్రతిష్టాత్మకంగా మహోత్సవ వేల రానే వచ్చింది. ఐదవ రోజయిన బుధవారం ఉదయం విగ్నేశ్వర పూజతో వేద పండితులు ఆలయ ప్రతిష్టా మహోత్సవానికి శ్రీకారం చుట్టారు. పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, యంత్రమార్జనలు, గత్వ వ్యాసం, రత్న వ్యాసం, రజత యంత్ర స్దాపన, శ్రీ కనగదుర్గ అమ్మవారి విగ్రహ స్దాపన, ఆలయం కు నలువైపులా నిర్మించిన నాలుగు ఉప ఆలయాలయిన శివలింగం, విగ్నేశ్వర, వారాహి అమ్మవారు, సుబ్రహ్మణ్య స్వామి, నాగ బందం, నవగ్రహాల యంత్ర ప్రతిష్టా మహోత్సవం, 35 అడుగుల ద్వజ స్దంభ స్దాపన, ఆలయం ఎదురుగా వ్యాపారి రెడ్డి సత్యనారాయణ వితరణతో ఏర్పాటు చేసిన 21 అడుగుల సంజీవ పర్వత ఆంజనేయ స్వామి వారి భారీ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం విలపర్తి వీరభద్ర శర్మ, కామేశ్వర శర్మల ఆధ్వర్యంలో వేదాగమ పండితులచే శాస్త్ర ప్రకారం, ధర్మం ప్రకారం నిర్వహించారు. అనంతరం మూలమంత్ర మహోత్సవములు, పూర్ణాహుతి, అగ్ని ప్రదక్షిణ, అగ్ని ఉద్వాసన, కళాన్యాసములు, కుంభ దృష్టి, గోదృష్టి, దివ్య దర్శనం, పార్వతీ పరమేశ్వరుల శాంతి కళ్యాణం, దీక్షా విరమణ, మహదాశీర్వచనం అనంతరం భక్తులకు తీర్ధప్రసాద వితరణ అందచేసారు. తమ ఐదేల్ల కల సాకారమవడంతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం కనులారా తిలకించేందుకు భక్తజనం పోటెత్తారు. వేదపండితులు మంత్రోచ్ఛారణల నడుమ వేలాదిమంది భక్తులు జయజయధ్వానాలు పలకడంతో ఆలయ పరిసర ప్రాంతం అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగాయి. అనంతరం రౌతు నర్సింహారావు వితరణతో భారీ అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. వేలాదిమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించి అమ్మవారిపై భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఆలయ కమిటి అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, శివ్వారపు నరేష్, మండలోజు వీరాచారి, కేసంశెట్టి రవిచంద్ర, రౌతు నరసింహారావు, కణితి నాగరాజు, చెరుకూరి సుబ్రహ్మణ్యం, తంగిల్లపల్లి శంకరాచారి నేతృత్వంలో దాతల సహకారంతో ఆలయనిర్మాణం పూర్తి చేసారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణంకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటి ధన్యవాదములు తెలిపింది.

# ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి ని మర్యాదపూర్వకంగా ఐవైసి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

భద్రాద్రికొత్తగూడెం ( నిజం చెపుతాం ) :తెలంగాణ సెక్రటేరియట్ లోని సీఎం పేషి లో ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.



# సన్నబియ్యం అన్నం ఎలా ఉందమ్మా





**– టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**
**– సన్న బియ్యం లబ్ధిదారుడు నర్సింగ్ వీరయ్య కుటుంబంతో కలిసి భోజనం**

భద్రాద్రికొత్తగూడెం (నిజం చెపుతాం ) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న రేషన్ బియ్యం పథకం అమలు పట్ల ప్రజల్లో స్పందన తెలుసుకునే క్రమంలో భాగంగా సన్నబియ్యం లబ్ధిదారుడు సుజాతనగర్ గరీబ్ పేట గ్రామస్తులు నర్సింగ్ వీరయ్య ఇంట్లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో వెళ్లి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు భోజనం చేశారు. సన్నబియ్యం అన్నం ఎలా ఉందమ్మా..! అని అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పంపిణీ చేస్తుండటంతో డీలర్ దగ్గరకు వెళ్లి సన్న బియ్యం తెచ్చుకొని సంతోషంగా వండుకుని తింటున్నామని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వసంత చేసిన వంటకాలు ఎంతో రుచిగా ఉన్నాయని సన్న బియ్యం అన్నం ఎంతో రుచిగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నడంతో ఇంటిల్లిపాది ఎంతో సంతోషంగా భోజనాలు చేస్తున్నారని చిన్నపిల్లలు కూడా ఎంతో సంతోషంగా ఉంటున్నారన్నారు. అందరికీ సమాజంలో సమానత్వం కల్పించేలా ఉన్నవాడైన లేనివాడైన ఒకే రకమైన భోజనం చేయాలని మంచి సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పేదలకు అందజేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో మహిళల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని అన్నారు. అన్న మా ఇంటికి రండి భోజనం చేయండని సోదరీమణులు ఎంతో ఆప్యాయంగా పిలుస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలు లేకుండా, లబ్ధిదారులందరికి అవి అందేలా చూడలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. ఆప్యాయంగా తనను ఇంటికి భోజనానికి పిలిచిన నర్సింగ్ వీరయ్య వసంత దంపతులకు నూతన వస్త్రాలు ఇచ్చి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, ఓబీసీ సెల్ బొబ్బల వెంకట్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, నర్సింగ్ బిక్షం, రెడ్డిమల్ల వెంకన్న, పెద్ద వెంకన్న, రాములు, బి రవి, ఉపేందర్, వల్లపు పద్మ, వీరమ్మ, కృష్ణవేణి, సోషల్ మీడియా మండల కో–ఆర్డినేటర్ బిరేల్లి వీరభద్రం, మార్తి వెంకన్న, కసనబోయిన రామ్మూర్తి మధు, తిరుపతి, శ్రీను, వెంకటేష్, వేణు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత

జగిత్యాల, ఏప్రిల్ 16 (నిజం చెపుతాం)మల్యాల మండలంలోని నూకపల్లి, రామన్నపేట మల్యాల, కొడిమ్యాల మండలం పూడూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ బి. ఎస్ లత సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాల పనితీరును పరిశీలించారు. కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా కొనుగోళు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం వచ్చేలా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ కోసం ఏర్పాట్లు చేయాలనీ, తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు.



# నిరుపేదకి పుస్తే,మెట్టలు అందజేత...

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ( నిజం చెపుతాం)దన్వాడ గ్రామనికి చెందిన నిరుపేద ముదిరాజ్ బిడ్డ పెళ్లి కి అర్చన జ్యువెలర్స్ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు మంగళవారం పుస్తే , మెట్టలు నిరుపేద కుటుంబానికి ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో మన స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి, నారాయణ పేట జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎం.కాంత్ కూమార్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్స్ ఎ.వినోద్ కుమార్,బి.మారుతి తదితరులు పాల్గొన్నారు.



# తమ కూతురు వివాహానికి ఎంపి నీ ఆహ్వానించిన సామాన్య కార్యకర్త.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా కేంద్రంలోని 19 వ వార్డుకు చెందిన బిజెపి కార్యకర్త రాదా మల్లేష్ దంపతుల కూతురు వివాహానికి తప్పక హాజరై వధూవరులు లను ఆశీర్వదించాలని పాలమూరు ఎంపి డి కే అరుణ ను కలిసి బిజెపి సామాన్య కార్యకర్త మల్లేష్ మంగళవారం పెళ్లి ఆహ్వాన పత్రిక ను అందజేశారు.అందుకు తప్పకుండా పెళ్లికి హాజరవుతానని ఎంపి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**– వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ( నిజం చెపుతాం)రైతులకు అన్నివిధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నదని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. సదా శివారెడ్డిఅన్నారు.మంగళవారం నారాయణపేట మండలం అపిరెడ్డిపల్లి,కోటకొండ గ్రామాల్లో రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. రైతులకు 2లక్షల రుణమా ఫీ చేసిందనీ,రైతు బందు వేసిందన్నారు.ఖరీఫ్ లో మద్దతు ధరకు వరీదాన్యం కొని క్విం టాలుకు 5వందల బోనస్ ఇచ్చిందని అన్నారు.ఈ రబీలో ప్రభుత్వమే వరీ దాన్యం కొనుగోలు చేస్తుందని అన్నా రు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యాన్ని2320 కి క్వింటాలు, సాధారణ గ్రేడ్ కు 2,300 కి కొనడం జరుగుతుందనీ తెలిపా రు.ఈ సారి గతం కన్నా ఎక్కు వ ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గవినొల్ల గోవర్ధన్ రెడ్డి, హనుమంతు,గ్రామ నాయకులు శుభాన్ రెడ్డి,విశ్వనాథ్,ప్రశాంత్,స రాజు, రాంచందర్ ,అశోక్ రెడ్డి, అలాగే కొటకొండలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ లక్ష్మీ,ప్రత్యేక అధికారి రాములు, ఏ పి ఎం గోపాల్,సిసి లు విజయ,నర్సింహులు,వి ఏఒ.భిమేష్,రాజేశ్వరి,భారతమ్మ,అనిత,కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

